# ప్రతి పేదవాడికి ఆరోగ్యం - ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

**అవుకు, అక్టోబర్11, ప్రభాతవార్త:** అవుకు మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో 2వ సచివాలయ పరిధిలో ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మరియు అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డిలు సంయుక్తంగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆరోగ్య శ్రేయస్సే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్యసురక్ష



కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఉపయోగించుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. బనగానపల్లె నియోజకవర్గం లోని అన్ని గ్రామ సచివాయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వాటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రధాన కార్యదర్శి జయ చంద్రారెడ్డి, అవుకు పట్టణ ఉపసర్పంచ్ చల్లా రఘునాథరెడ్డి, మాజీ సర్పంచ్ దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, చల్లా విక్రాంత్‌రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షులు రామన్న, మండల అధికారులు, ప్రభుత్వ వైద్యులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.


కర్నూలు | నంద్యాల

వార్త

12 అక్టోబర్ , 2023 గురువారం పేజీలు 4


# దేవరగట్టు బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

**ఉత్సవాల నిర్వహణకు తగిన వసతులను కల్పించాలి : కలెక్టర్ డా.జి.సృజన**

**కర్నూలు, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఈ నెల 24 న దేవరగట్టు బన్ని ఉత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని దేవాలయ కమిటీ సభ్యులకు సూచిస్తూ ఉత్సవాల నిర్వహణకు తగిన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో దేవరగట్టు బన్ని ఉత్సవ ఏర్పాట్ల పై ఎస్పీ జి. కృష్ణకాంత్‌తో కలిసి అధికారులు, దేవస్థాన కమిటీ సభ్యులతో సమీక్షించారు.. తొలుత ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఉత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించారు.. బన్ని ఉత్సవాలుగా ప్రసిద్ధి గాంచిన శ్రీశ్రీశ్రీ మాళా సహిత మల్లేశ్వర స్వామి దసరా ఉత్సవాలు ఈ నెల 19-28 వరకు హోళగుంద మండలం దేవరగట్టులో జరగనున్నాయని, 80 వేల నుండి లక్షన్నర మంది ఈ ఉత్సవాలలో పాల్గొననున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉత్సవాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శాంతి, భద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా చూసే బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. వంద వరకు సి.సి.టి.వి కెమెరాలు, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయాలని సంబంధిత



అధికారులను ఆదేశించారు. దేవాలయంలో ఐరన్ బ్యారికేడ్ల ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఏ ఏ రోడ్లు మరమ్మతులు అవసరమో వాటి వివరాలు ఇస్తే వాటిని మరమ్మతులు చేస్తామని ఆదోని డిఎస్పీ కి సూచించారు.. సత్వర వైద్యసేవలకై అడ్వాన్స్ లైఫ్ సపోర్ట్ కలిగిన 4 అంబులెన్సు లు ఏర్పాటు చేయాలని డిఎంహెచ్వో డా. రామ గిడ్డయ్యను ఆదేశించారు. అగ్నిమాపక వాహనాలను అందుబాటులో ఉంచాలని ఫైర్‌శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 18 న దేవరగట్టు లో ఏర్పాట్లపై మళ్ళీ సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన రావు, పత్తికొండ ఆర్డీవో మోహన్ దాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్నబోతున్న.. పంచాయతీలు..!

- నిధులు నిల్.. అజెండా ఫుల్..
- పంచాయతీల్లో ఖజానా ఖాళీ..
- ఎప్పటికప్పుడు ఊడ్చేస్తున్న ర్రాష్టం..
- నిధులు లేకుండా పనులెలా అంటున్న సర్పంచ్‌లు..





**కోసిగి, అక్టోబరు 11, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం 980 పంచాయతీలు ఉన్నాయి.. వీటన్నింటిలో స్వచ్ఛతా హీ సేవా పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.. ఇందులో భాగంగా గ్రామాల్లో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడం, ప్లాస్టిక్ నిషేధం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం వంటి పలు కార్యక్రమాలను చేపట్టారు.. అసలు పంచాయతీల నిధుల అంశాలను ప్రస్తావించకుండా కార్యక్రమాలను చేపట్టారు.. దీంతో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.. సొంత డబ్బుతో ఈ పనులు చేయాలా అని ప్రశ్నిస్తున్నారు.. అలా చేస్తే ఖర్చు పెట్టిన డబ్బులు ఎప్పుడొస్తాయో తెలియని పరిస్థితి ఉందని సర్పంచ్‌లు, కార్యదర్శులు ఆందోళన చెందుతున్నారు..

**నిధులు లేకుండా పనులు ఎలా:**

ముఖ్యంగా గ్రామ పంచాయతీలల్లో నిధులు నిండుకున్నాయి.. కేంద్రం నుంచి వస్తున్న ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ప్రభుత్వం మళ్లిస్తుండడంతో పంచాయతీలలో ఖజానాలు ఖాళీ అయ్యాయి.. రోడ్లపై ఏర్పడిన గుంతలలో గుప్పెడు మట్టిపోయాలన్నా సర్పంచ్‌కు తిప్పలు తప్పడం లేదు.. స్వచ్ఛ సంకల్పం పేరుతో గ్రామాలలో రోడ్లు శుభ్రపరచడం, డ్రైనేజీలు మరమ్మత్తులు చేయటం, వీధులలో పేరుకుని పోయిన చెత్తాచెదారం తొలగించడంతో పాటు శానిటేషన్ పనులు ముమ్మరంగా చేయాలని పెద్ద ఎత్తున అజెండా పెట్టి మరీ ఆదేశిస్తున్నారు.. వీటిని చూచి ఏమి చేయాలో తెలియక పంచాయతీ సర్పంచ్‌లు తలలు పట్టుకోవడమే కాదు ఇక తమ పని అయిపోయిందని చేతులెత్తేస్తున్నారు.. ప్రతి పంచాయతీలో అభివృద్ధి పనులు కంటికి కనిపించటం లేదు.. దీర్ఘకాలిక సమస్యలు వెక్కిరిస్తున్నాయి.. అయితే మేజరు పంచాయతీలలో మాత్రం అడపా దడపా వస్తున్న నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు తెలుస్తోంది.. అంతేకాక ఇటీవల కురిసిన వర్షాలతో పారిశుద్ధ్యం పడకేసింది.. అనేక గ్రామాలు మురికి కూపంగా మారాయి.. డ్రైనేజీలు పూడికపోయాయి.. మరమ్మత్తులు చేయడానికి సైతం గ్రామ పంచాయతీలో నిధులు లేవు..

**పంచాయతీలలో ఖజానా ఖాళీగా ఉంది.. కేంద్రం నుంచి వస్తున్న నిధులు ఎప్పటికప్పుడు ర్రాష్ట ప్రభుత్వం మళ్లిస్తుండడంతో ఖాతాల్లో చిల్లిగవ్వ కూడా కనిపించడం లేదు.. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో రోడ్లను శుభ్రపర్చడం, డ్రైనేజీలు మరమ్మత్తులు చేయటం, వీధుల వెంట చెత్తాచెదారం తొలగించటంతో పాటు శానిటేషన్ పనులు ముమ్మరంగా చేసారు.. అసలు నిధులే లేకుండా ఇవన్నీ ఎలా చేయాలోనని సర్పంచ్‌లు తలలు పట్టుకుంటున్నారు.. అక్టోబరు 2వ తేది గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభమైన స్వచ్ఛతా హీ సేవ కార్యాక్రమాలు మొక్కుబడిగా చేపడుతున్నారు.. బ్యానర్లతో ర్యాలీలు చేసి మమ అనిపిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.. చాలా పంచాయతీలలో అసలు ఇవి కూడా జరపడం లేన్నట్లు తెలుస్తోంది..**


• వివరాలు 2లో




## పడితరం కాంట్రాక్టు ఉద్యోగికి బదీలి ఉండదా..!?

: ఏండ్ల తరబడి తిష్ట వేయడంలో అంతర్యం ఏమిటి...?

: అదికారులు ఇదేమి చోద్యం స్వామి...?

**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్11, ప్రభాతవార్త**

రామా..! రామా..! ఇదేమి చోద్యం స్వామి..? ఈ రామానాసూరునికి బదీలి ఉండదా స్వామి..? ఏండ్ల తరబడి ఒకే చోట తిష్ట వేసుకోని ఉండడంలో అంతర్యమేమిటి స్వామి..? ఇదేమన్న బ్రహ్మ రహస్యమా స్వామి..?దేవస్థానం అదికారులకు ఈ విషయం తెలియదా స్వామి..? దేవస్థానం నియమ నిబందనలు అందరికి వర్తించాలిగదా స్వా...? శ్రీశైలదేవస్థానంలో పడితరంలో కాంట్రాక్టు వర్కర్‌గా పనిచేస్తు ఏండ్ల తరబడి బదీలీ అనే మాట లేకుండా కోనసాగడంపై దేవస్థానం ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. క్షేత్రపాలనాధికారులు ఉద్యోగులందరిని రోటేషన్ పద్దతిని ఆవలంబిస్తు పారదర్శకతను పాటిస్తూ అంతర్గత బదీలీలు నిర్వహిస్తుంటారు. పడితరంలో కాంట్రాక్టు వర్కర్‌ని ఏండ్ల తరబడి కోనసాగించడంలో లోగుట్టు మంత్రం ఏమిటి? దేవస్థానంకు అవసరమైన సరుకులన్ని పడితరం స్టోరు సకు టెండర్ ప్రక్రియ ద్వారా రమారమి కోట్ల రూపాయాల్లో సరఫరా జరుగుతుంటాయి. ఈ విధంగా జరిగేచోటా ఒక కాంట్రాక్టు వర్కర్‌కు పెద్ద పీటా వేసి బదీలి అనే మాటకే తావులేకుండా అదికారులు వ్యవహరించే తీరులో అంతర్యం వెలుగు చూడాల్సి ఉంది. ఈ వర్కర్‌పై దేవస్థానం ద్వీతీయశ్రేణి అదికారులకు ఎందుకు ఇంత ప్రేమ....?ఈయన ద్వారా లోగుట్టు చెయి తడబాటులు అదికారులకు ఏమైన జరుగుతున్నాయా...?ఈయనకు తెరవేనుక సూత్రదారులు ఎవరు...? పాత్ర దారులు ఎవరు....?ఏ లాబాపేక్షా ఎవరికి లేనప్పుడు బదీలి పర్వం ఎందుకు కోనసాగడం లేదు....?ఈ కాంట్రాక్టు వర్కర్ ఓ రెంజిలోనే పడితరంలో చక్రం తిప్పుతున్నాడన్నా గుస గుసలు ఉద్యోగుల్లో వినబడుచున్నాయి. అయ్యావారికి చాలు ఐదు వరహాలు, పిల్లవాళ్లకు చాలు పప్పు బెల్లాలు అనే పూర్వం పద్యం నానుడిగా పంచిపెట్టుతున్నట్లు విమర్శలు గుప్పుమంటున్నాయి. ఈ కాంట్రాక్టు ఉద్యోగి చెప్పిందే వేధంలా అందరి మన్ననలతో మూడు పువ్వులు ఆరు కాయలుగా దర్జాగా చక్రం తిప్పుతుండడం సహచర ఉద్యోగుల్లో లుకలుకలు వినబడుచున్నాయి. ఈ వర్కర్‌కు ఉన్నా పలుకుబడినా....? ఉన్నాతాదికారులా చలువానా....?ఇంక ఏమైన లోగుట్టు తేర వెనుక రహస్యలు ఏమైన ఉన్నాయా....?ఈ ప్రశ్నలన్నింటికి సంబందిత విభాగం అదికారుల నుండి వెల్లడికావాల్సి ఉంది. ఈ నేపధ్యాంలోనే నూతనంగా భాధ్యతలు స్వీకరించిన క్షేత్రపాలానాదికారి ఈ కాంట్రాక్టు వర్కర్ బదీలి విషయంపై ఎంత కాలం నుండి బదీలి లేకుండా ఉన్నాడో సమగ్రస్థాయిలో విచారణ జరిపి బదీలి ప్రక్రియ కోనసాగించాలని సహచర దేవస్థానం ఉద్యోగులు కోరుతున్నారు.

# రబీ.. రైతన్నను గట్టెక్కించేనా..?

- ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్న అన్నదాత
- ఉమ్మడి జిల్లాలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 3,20,525హెక్టార్లు
- ఇందులో 4లక్షల ఎకరాల్లో పప్పుశనగ సాగయ్యే అవకాశం
- ఇప్పటికే పొలాల్లో ఎరువులు విత్తుకుంటున్న అన్నదాతలు
- వర్షం కురిస్తే విత్తుకు సిద్దంగా వున్నరైతన్నలు ..
- కొన్ని గ్రామాల్లో శనగ సాగు మొదలు పెట్టిన కర్షకులు



**ఉమ్మడి కర్నూల్ జిల్లాలో విస్తారంగా సాగుచేసే పప్పుశనగ రైతులు ఇప్పుడు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ సాగు ఉమ్మడి జిల్లా రైతన్నలకు తీవ్ర కష్టాలనే మిగిల్చింది. జిల్లాలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఖరీఫ్ సాగుకు ఏమాత్రం సహకరించక పోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉమ్మడి కర్నూల్ జిల్లాలో ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 5లక్ష హెక్టార్లు కాగా అందులో సగం వంతు కూడా సాగుకు నోచుకోలేదు. కొన్ని ప్రాంతాల్లో సాగుచేసిన పంటలు వర్షాభావ పరిస్థితుల కారణంగా నిలువునా ఎండిపోవడంతో రైతన్నలు వాటిని దున్నేసిన సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో వర్షంలేక దిగుబడి పూర్తిగా తగ్గి పోయింది. ఇంకొన్ని ప్రాంతాల్లో అసలు సాగుకే నోచుకోని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిస్థితుల్లో రబీ సీజన్ సాగైనా తమను గట్టెక్కించక పోతుందా అన్న ఆశతో అన్నదాతలు రబీ సాగుకు సిద్ధమవుతున్నారు.**

**కొలిమిగుండ్ల, అక్టోబరు 11, ప్రభాతవార్త :** కాగా కొద్ది రోజుల క్రితం తెలంగాణాతో పాటు, రాష్ట్రంలోని పలు ప్రాంతాలు భారీ వర్షాలు కురవగా, కర్నూల్ జిల్లాలో మాత్రం భారీ వర్షాల జాడ కానరావడం లేదు. అరకొర వర్షాలే తప్ప భారీ వర్షాలు నమోదు కాలేదు. ఈ పరిస్థితుల్లో అన్నదాత మొక్కవోని ధైర్యంతో రబీ సాగుకు వడివడిగా అడుగులు వేస్తున్నాడు. ఉమ్మడి కర్నూల్ జిల్లాలో రబీ సాధారణసాగు విస్తీర్ణం సుమారు 3,20,525 హెక్టార్లుగా వున్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు. ప్రధానంగా పప్పుశనగ పంటను అత్యధికంగా 4లక్షలకు పైగా ఎకరాల్లో సాగు చేసే అవకాశం వున్నట్లు అంచనా వేస్తున్నారు. కాగా ఇందులో సుమారు సగ బాగం కోవెలకుంట్ల, బనగానపల్లె సబ్ డివిజన్‌లలోనే పప్పుశనగ సాగవుతుండడం గమనార్హం. పప్పుశనగతో పాటు జొన్న, మొక్క జొన్న, వేరుశనగ, వరి, మిరప కంది, మినుము తదితర పంటలు సొతం జిల్లా వ్యాప్తంగా రైతన్నలు సాగు చేయనున్నట్లు అధికారుల గణాంకాల ద్వారా తెలుస్తోంది. రబీసాగు కోసం ఇప్పటికే పొలాల్లో లక్షలు విలువ చేసే ఎరువులు విత్తుకుంటున్న అన్నదాత వరుణుడి కరుణ కోసం ఆకాశం వైపు ఆశగా ఎదురు చూస్తున్నాడు.


• వివరాలు 2లో


## ప్రతి పేదవాడి ఆరోగ్యంగా ఉండాలన్నదే జగనన్న ధ్యేయం

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన,కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్**

**కర్నూలు రూరల్, అక్టోబరు 11, ప్రభాతవార్త** ప్రతి పేదవాడి ఆరోగ్యంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సృజన, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌లు అన్నారు. మండల పరిధిలోని ఉల్చాల గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ సృజన, కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్‌లు హాజరై జగనన్న సురక్ష కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ముందుగా గ్రామంలో వాలంటరీలతో జగనన్న సురక్ష కార్యక్రమం గురించి అవగాహన కల్పించి అనారోగ్య సమస్యలున్న గ్రామప్రజలకు వైద్యులతో పరీక్ష చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా పేదప్రజలకు కంటి సమస్యలు, బిపి, షుగర్, గుండె జబ్బులు మొదలగు వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి అవసరం ఉంటే మెరుగైన వైద్యం కొరకు ఆరోగ్యశ్రీ ద్వారా ప్రైవేటు ఆసుపత్రిలో రెఫర్ చేస్తామన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల వైద్య సేవలను ప్రభుత్వమే ఉచితంగా ప్రజలకు అందచేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రమంతటా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం మొదలుపెట్టి ప్రతి గ్రామాన్ని, పట్టణలలో అనారోగ్య సమస్యలతో భాదపడుతున్న వారిని వెతికి వారికి కావాల్సిన వైద్యసేవలు అందచేస్తున్నారన్నారు. గత ప్రభుత్వాల్లో పట్టణాలకు వెళితే ప్రజలకు అనారోగ్య సమస్యలు తెలిసేవని కానీ జగనన్న ప్రభుత్వంలో వైద్యులే ప్రతి పల్లెటూరికి, వారి ఇళ్ల దగ్గరకి వచ్చి వారికి ఉన్న అనారోగ్య సమస్యల్ని తెలుసుకుని వారికి కావాల్సిన వైద్య సేవలు అందిస్తున్నారని ఇది దేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేదని కేవలం మన రాష్ట్రంలోనే మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ, తహశీల్దార్ శివరాముడు, ఉల్చాల గ్రామసర్పంచ్ విద్యాసాగర్, కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు, పసుపుల భాష తదితరులు పాల్గొన్నారు.



## ఇదెక్కడి చోద్యం అయ్యా..!

: పేరుకు ఉన్నత పాఠశాల..చదువుకు సున్నా

: బాలికల ఉన్నతపాఠశాలలో తగ్గిన ఉత్తీర్ణత

: దుమ్ముతో నిండిపోయిన పాఠశాల నీటి ట్యాంకులు

: ట్యాంకుల శుభ్రతను విస్మరించిన అధికారులు

: కలుషిత నీటితో రోగాల పాలవుతున్న విద్యార్థినీలు

: అమలు కాని మోను..నీటి బిందెలను మోస్తున్న పిల్లలు

: నాసిరకమైన భోజనాన్ని వడ్డిస్తున్న నిర్వహకులు

: వచ్చామా వెళ్ళామా అన్నరీతిలో గురువులు

**ప్యాపిలి అక్టోబరు11 ప్రభాతవార్త:** సమాజంలో విద్యకు పెరిగిన ప్రాధాన్యత వల్ల కొంతమంది కాసులు కురిపించే కల్పవృక్షంలా మార్చుకుంటున్నారు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చుకుని ప్రవేటు విద్యాసంస్థలు ప్రజలను నిలువుదోపిడి చేస్తున్నారు. నేడు విద్య ఖరీదైన వస్తువుగా మారి సామాన్యులకు నాణ్యత కలిగిన చదువులు అందని ద్రాక్షపండులా మారుతున్నాయి. ప్రవేటు విద్యాసంస్థ లలో పీజులుంను మోయలేక ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను తల్లితండ్రులు పంపుతున్నారు. ప్రభుత్వ పాఠశా లలో నాణ్యమైన విద్యను అందించడం కోసం అనేక పధకాలను కోట్లాది రూపాయల నిధులతో అమలు చేస్తున్నారు. నాడు నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలలను ఆధునికరణ చేస్తున్నారు. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల కోసం..




2లో


## వన్యప్రానులను వేటాడి చంపితే.. కఠినమైన చట్టాలు..!

: మూడు రేంజ్‌లలో వేటగాళ్లను ఆదుపులోకి

: వార్త కథనానికి స్పందించిన అటవీశాఖ అధికారులు

: నాటుతుపాకి, ద్విచక్రవాహనం స్వాదీనం

: ఇద్దరు వేటగాళ్లను మేజిస్ట్రేట్ ముందు హాజరు

: మరికొంత మంది వేటగాళ్ల కోసం గాలింపు చర్యలు

: వెంకటాపురం గ్రామంలో వాలంటరి కన్నుసైగలో వన్యప్రానుల వేట




2లో


**ఆత్మకూరు అక్టోబర్11, ప్రభాతవార్త:** వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలో వన్యప్రానులను వేటాడి చంపితే కఠినమైన చట్టాలు అమలు చేయక తప్పదని ఆత్మకూరు డిప్యూటి డైరెక్టర్ ఆలెన్‌చాంగ్ టేరాన్ పేర్కొన్నారు. బుదవారం డివిజన్ పరిధిలోని వెలుగోడు, ఆత్మకూరు, నాగులూటి రేంజ్‌ల పరిధిలో అనుమతి లేకుండా అడవిలోకి ప్రవేశించి వన్యప్రానులను వేటాడి చంపిన వేటగాళ్లను ఆదుపులోకి తీసుకోని విచారించగా వారి వద్ద నుంచి ఒక నాటుతుపాకి, హోంగా సైన్ ద్విచక్రవాహనం, సల్ఫర్‌టార్చిలైట్ సౌండ్ సిస్టిమ్ తుపాకికి వాడే మందుపాత్ర స్వాదీనం చేసుకున్నట్లు తెలియజేశారు.

# వన్యప్రానులను వేటాడి చంపితే కఠినమైన చట్టాలు

**(తరువాయి)** నాగులూటి రేంజ్‌లోని వెంకటాపురం బీట్ పరిధిలో ఈనెల10వతేది తెల్లవారుజామున 4గంటల సమయంలో పద్మారాజు కుంట సమీపంలో ఇద్దరు వ్యక్తులు గన్ తీసుకొని వేటకు వెళ్లిన సమాచారం అటవీశాఖ అధికారుల దృష్టికి రావడంతో వెంటనే సిబ్బందితో అప్రమత్తమైన రేంజ్ దొరస్వామి దాడి చేయగా రాజు అనే మైనర్ బాలుడుని ఆదుపులోకి తీసుకోని విచారణ చేశారు. అతని దగ్గర ఉన్న వేటకు ఉపయోగించిన వస్తువులను స్వాదీనం చేసుకోవడం జరిగిందన్నారు. మరోవ్యక్తి వెంకటాపురం గ్రామంలో వాలంటరిగా విధులు నిర్వహిస్తున్న సత్యమయ్య అనే వ్యక్తి 2020 సంవత్సరంలో వన్యప్రానుల వేటలో పాత ముద్దాయిగా ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ ముద్దాయి పరారిలో ఉండడంతో గాలింపు చర్యలు చేపట్టిన్నట్లు వివరించారు. వెలుగోడు రేంజ్ పరిధిలోని ఈనెల 7వతేదిన నందుల లింగమయ్య మిట్ట బేసుక్యాంపు సమీపంలో అడవిలో తుపాకి పేలుడు శబ్దాలు రావడంతో అటవీశాఖ అధికారులు వెంటనే గస్తి నిర్వహించి ఆ ప్రాంతంలో మనుషుల అలజడి గుర్తించి అటవీశాఖ అధికారులు పట్టుకునేందుకు ప్రయత్నించగా అక్కడి నుంచి వేటగాళ్లు పరారు అయ్యారని తెలిపారు. చుట్టుపక్కల ఉన్న ప్రాంతాలను పరిశీలించగా బొగ్గులపెంట ప్రదేశంలో మూడు చుక్కల దుప్పుల కళేబేరాలను గుర్తించి వాటిని పరిశీలించగా తుపాకితో కాల్చిన్నట్లు గుర్తి ంచడంమైందన్నారు. ఒకటి మగ్గచుక్కల దుప్పి, రెండు ఆడచుక్కల దుప్పిలను గుర్తించి వన్యప్రానుల సంరక్షణ 1972 చట్టం ప్రకారం 7 సంవత్సరాల కఠినకారాగార శిక్షవిదించడం జరిగిందన్నారు. అటవీశాఖ అధికారులు పరారిలో ఉన్న ముద్దాయిల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఆత్మకూరు రేంజ్ అధికారి పట్టాబి ఆద్వర్యంలో ఈనెల 10వతేదిన బలపాలతిప్ప గ్రామ సమీపంలో కనితిని వేటాడి చంపిన ముద్దాయిని అటవీశాఖ అధికారులు ఆదుపులోకి తీసుకొని విచారించగా కొత్తపల్లి మండల పరిధిలోని సిద్దేశ్వరం గ్రామానికి చెందిన నిమ్మలబాలస్వామిని అరెస్టు చేసి సుమారు 6కేజిల కనితి మాంసం చర్మాని అటవీశాఖ అధికారులు స్వాదీనం చేసుకోని నిమ్మలరాజు ఎర్రమఠం చెంచుగూడెం, మర్రిపాల బయన్న జానాల గూడెం, ఐలేని గోపాల్ ఎర్రమఠం గూడెనికి చెందిన వేటగాళ్లుగా గుర్తించాము. అటవీశాఖ అధికారుల ఆదుపులో ఉన్న నిమ్మలబాలస్వామిని బుదవారం ఆత్మకూరు జ్యూడిషియల్ సీనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపర్చగా ఈనెల 25వరకు రిమాండ్ విదించారని తెలిపారు. ఈ దాడులో నాగులూటి డిఆర్ఓ రత్నప్రభావతి, ఎబిఓ రజాక్, ఎఫ్‌బిఓ ముర్తుజావలి, ఆత్మకూరు రేంజ్ పరిధిలోని ఎఫ్ఎస్ఓ నాగేశ్వరరావు, పాములేటి, బీట్ ఆపిసర్, ప్రొటెక్షన్ వాచ్చర్లు, తదితరులు పాల్గోన్నారు.

# రబీ.. రైతన్నను గట్టెక్కించేనా..?

**(తరువాయి)**గత కొన్ని రోజులుగా ఊరిస్తున్న వరుణుడు చిన్నపాటి చిరుజల్లులతో ఊరిస్తూ ఊసురు మనిపిస్తున్నాడు. దీంతో అన్నదాతల అందోళనలకు అవధులు లేకుండా పోయాయి. ఏక్షణాన్నైనా వరుణుడు కరుణంచక పోతాడా .. రబీ సాగు పూర్తి స్థాయిలో సాగక పోతుందా అన్న ఆశతో రైతన్నలు ఎదురు చూస్తున్నారు. మరోవైపు పూర్తి స్థాయిలో వర్షాలు కురవకపోయినా కొన్ని గ్రామాల్లో రైతులు మొక్కబోని ధైర్యంతో సాగుకు సిద్దమవుతున్నారు. లక్షలాది రూపాయాలు పెట్టుబడులను ఎరువుల రూపంలో భూమిలో పోస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో వేలాది మంది రైతులు భూమిలో వున్న పదును ఎంత మాత్రం గట్టెక్కిస్తుందోనని లెక్కలు వేస్తున్నారు. అయితే ఖరీఫ్‌లో సాగుచేసిన పంటలు సైతం ప్రస్తుతం వర్షం కోసం ఎదురు చూసే పరిస్థితి నెలకొనడంతో అన్నదాతకు అందోళన తప్పడలేదు. మరో పది రోజుల్లో వర్షం వస్తే తప్ప పప్పుశనగ పూర్తి స్థాయిలో సాగయ్యో పరిస్థితి లేదని అన్నదాతలు పెర్కొంటున్నారు. త్వరితగతిన వర్షాలు కురిసి రబీ సాగైనా అన్నదాతను గట్టెక్కించాలని అశిద్దాం ..!

# చిన్నబోతున్న పంచాయతీలు..!

**(తరువాయి)** మరీ ముఖ్యంగా పెరుగుతున్న జ్వరాలకు సంబందించి ఏవైన పారిశుద్వపనులు చేసేందుకు కూడా నిధులు లేకపోవడంతో ఏమి చేయాలో తెలియని సంగ్దితలో సర్పంచ్‌లు ఉన్నారు..

**పెనుభారంగా మారిన సచివాలయ వ్యవస్థ:** సచివాలయాలు ఏర్పడిన దగ్గర నుంచి వాటి నిర్వహణ బాధ్యత కూడా పంచాయతీలే తీసుకున్నాయి..దీని వల్ల ప్రతి నెల మైనర్ పంచాయతీ అయితే రూ.8 వేల నుంచి పదివేలు, మేజరు గ్రామ పంచాయతీ అయితే రూ.10వేల నుంచి 25 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తుందని పంచాయతీల సర్పంచ్‌లు వాపోతున్నారు.. గతంలో పంచాయతీలకు వివిధ రూపాలలో నిధులు సమకూరేవి.. నీటి తీరువా, స్టాంప్‌డ్యూటీ, ఇసుక సీనరేజ్ తదితర వాటి నుంచి నిధులు పంచాయతీలకు జమ అయ్యేవి.. కాని కొంత కాలంగా అవి పంచాయతీలకు జమ కావడం లేదు.. దీనివల్ల పంచాయతీలకు అదనపు భారం పడుతోంది..

**పారిశుద్ధ్య లోపంతో విజృంభిస్తున్న జ్వరాలు:** మరోవైపు పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో దోమలు పెరిగిపోతున్నాయి.. విషజ్వరాలు విజృంభించి వేలాది మంది ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.. నిధులు లేకపోవడంతో దోమల నివారణ మందులు కూడా పిచికారి చేయలేని పరిస్థితుల్లో పంచాయతీలు ఉన్నాయి.. స్వచ్ఛ గ్రామాలుగా గ్రామాలను తీర్చిదిద్దడానికి గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ షెడ్లను గతంలో పెద్ద ఎత్తున్న నిర్మించారు.. ఆ షెడ్ల నిర్వహణ నిధుల లేమితో మూలన పడింది.. గ్రామాల్లో చెత్త సేకరిస్తున్నప్పటికీ నిధులు లేమి వల్ల డీగ్రేషన్ చేయలేక చెత్త, చెదారాలను రహదారులపైనే వేస్తుండడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి..

**ఎన్నికల వేళ నిధుల వస్తాయా:** పంచాయతీలలో సర్పంచ్‌లుగా ఎన్నుకోబడి రెండున్నర ఏళ్ల గడిచినా నేటికి సరైన అభివృద్దికి గ్రామాలు నోచుకోలేక పోయాయి.. అయితే రాష్ట్రంలో ఇక ఎన్నికలు సమీపిస్తుండడంతో పంచాయతీలకు నిధులు వస్తాయని సర్పంచ్‌లు ఆశతో ఎదురుచూస్తున్నారు.. ఒకవేళ నిధులు రాకపోతే గ్రామాలలో తాము ఏమి ముఖం పెట్టుకుని ప్రచారానికి వెళ్లాలని సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. ఏది ఏమైనప్పటికి ఎన్నికల వేళలోనైనా పంచాయతీలకు నిధులు వచ్చి గ్రామాలు అభివృద్ది పథంలో పయనిస్తాయని ఆశీద్దాం..

# చట్టసభల్లో దూదేకులకు స్థానం కల్పించాలి

**నంద్యాల హాస్పటల్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నూర్ నర్సింగ్‌హోం అవరణలో ఈనెల 29న గుంటూరులో జరిగే దూదేకుల సింహగర్జన సభను విజయవంతం చేయాలనే లక్ష్యంతో నంద్యాల జిల్లాస్థాయి దూదేకుల ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. సంఘ నాయకులు వాసవీ దస్తగిరి, ఆదాం సాహెబ్, సోమశేఖర్ తదితరులు తెలిపారు. ఈసందర్భంగా డా.బాబన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినప్పటికి ఇంతవరకు దూదేకుల ఉమ్మడి రాష్ట్రంలో ఏవరు కూడ చట్టసభల్లో ప్రవేశించలేదని ఈసారైన దూదేకుల పట్ల చిత్తశుద్దితో అవకాశం కాల్పించి పార్టీలకు మద్దతు ఇస్తామని అన్నిరాజకీయ పార్టీలు వారికి కనీసం రెండు ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని పిలుపునిచ్చారు. ఈసారి దూదేకులకు అన్యాయం చేస్తే అన్నిపార్టీలకు తగిన గుణపాఠం తెలుపుతా మన్నారు. ఈసందర్భంగా గుంటూరులో జరిగే సింహగర్జ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈకార్యక్రమంలో సంజామల మాజీ జడ్పీటిసి చిన్నబాబు, దోన్ అబ్దుల్లా, జకీర్, రహిమాన్, యర్రగుంట్ల పుల్లయ్య, వెస్టర్ టైలర్ దస్తగిరి, గోస్పాడు ఉశేని, కరిమద్దెల దాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ రైతు భరోసా రాని రైతులు ఈనెల 15లోపల ధరఖాస్తు చేసుకోవాలి

**నంద్యాల సిటి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వైయస్ఆర్ రైతుభరోసా రాని రైతులు ఈనెల 15లోగ ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్‌రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా రైతుభరోసా కార్య క్రమాన్ని అమలు చేస్తుందన్నారు. అయితే వివి ధ కారణాలతో ఈపథకం అందని రైతులు ఈనెల 15లోపల సంబంధిత రైతు భరోసా కేంద్రాల వద్దకు వెళ్లి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పాస్‌బుక్కు, బ్యాంకు పుస్తకం, అధార్‌కార్డు తీసుకెళ్లాలని తెలిపారు.

# అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించిన టిడిపి నేతలు

**కర్నూలు న్యూసిటి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తు కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ టీజీ భరత్ అధ్వర్యంలో టిడిపి నేతలు కర్నూలు నగరంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం చంద్రబాబుకు మద్దతుగా నినాదాలు చేశారు. దేశంలోనే మచ్చలేని నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేశారని అవేదన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా న్యాయమే గెలుస్తుందన్నారు. రాజకీయంగా ఆయనను ఎదుర్కొలేక ఇలాంటి తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏమి జరుగుతుందో ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలు సరైన విధంగా బుద్ది చెబుతారని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నేతలు నాగరాజుయాదవ్, మన్సూర్, అలిఖాన్, హామిద్, రాజ్యలక్ష్మీ, శ్రీధర్, వినోద్ చౌదరి, రాజ్‌కుమార్, బొల్లెద్దుల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల ఆలయం ఆదాయాన్ని ఇతర ప్రభుత్వ అవసరాలకు వాడరాదు

**కర్నూలు విద్య, అక్టోబరు 11, ప్రభాతవార్త:**స్థానిక కర్నూలు వినాయక ఘాట్ నందు జరిగిన విశ్వహిందూ పరిషత్ విలేఖరుల సమావేశంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాల్లో టిటిడి ఇదొక్క బడ్జెట్‌లో సంవత్సరంలో ఒకశాతం నిధులను తిరుపతి నగర అభివృద్ధి కేటాయించాల న్ననిర్ణయాన్ని విశ్వహిందూ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని ఈనిర్ణయాన్ని వెంటనే వెనక్కుతీసుకోవాలని టిడిపి బోర్డుని విశ్వహిందూ పరిషత్ కోరుతుంది. ఈనిర్ణయాన్ని వెనక్కుతీసుకోకపోయిన పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేస్తామని హిందూవుల ధర్మ అగ్రహాన్ని చవిచూడాల్సి వస్తోందని హెచ్చరించారు. విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం పాలకవర్గం ఇలా నిధులు ఇవ్వడం మొదలుపెడితే ఈనిధులను బదలాంచే ప్రక్రియలో ఇక పర్సంటేజిని పెంచుకుంటూ పోయే అవకాశం ఉంది. ఈపరిస్థితి నేరుగా తిరుమల తిరుపతి దేవస్థానం హుండిలో నుంచి మున్సిపాలిటి నిధులను కబ్జాచేయడం కోసం టిటిడి హుండిలో చేయిపెట్టినట్లుగా భావిస్తున్నామన్నారు. అలాగే తిరుపతినగరంలో ఉన్న అనేక టిటిడి అస్తుల నుంచి అనేక పద్దతుల్లో ఇప్పటికే ప్రభుత్వం నిధులను పొందుతూనే ఉంది. ఈకార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ధర్మప్రసార్ కన్వీనర్ ఎవి ప్రసాద్, రాష్ట్ర కోశాధికారి సందడి మహేష్, జిల్లా కార్యదర్శి మాలింగి భానుప్రకాష్, జిల్లా కోశాధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలి

**కర్నూలు విద్య, అక్టోబరు 11, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు పెన్షనర్లకు, కార్మికులకు నెలలో 11వ తేది వచ్చినప్పటికి ఇంకా చాల మందికి వేతనాలు చెల్లించకపోవడం దురదృష్టకరమని వెంటనే చెల్లించాలని నిత్యావసర ధరల పెరుగుదలకు అనుగుణంగా మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని, పాఠశాల నిర్వహణకు సంబంధించిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారున నేడు కర్నూలుమండలంలోని ఉన్నత పాఠశాలలో ఎస్టీయు సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, సీనియర్ నాయకులు శివనాగిరెడ్డి,గోవింద్‌నారాయణ అధ్వర్యంలో చేపట్టి ఉపాధ్యాయుల నుండి సమస్యలను సేకరించడం జరిగింది. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గోకారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఉద్యోగు లకు ఉపాధ్యాయులకు పెన్షనర్లకు, కార్మికులకు ఈనెల 11వ తేది వచ్చినప్పటికి జీతాలు చెల్లించలేకపోవడం చాల దురదృష్టకరమని వెంటనే జీతాలు చెల్లించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రాథమిక విద్యను సర్వనాశనం చేసే జీఓ 117ను వెంటనే రద్దుచేయాలని డిమాండ్ చేశారు.

# సిఐటియు కార్యాలయాన్ని ప్రారంభించిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి

**వెల్దుర్తి,అక్టోబర్11,ప్రభాతవార్త :** వెల్దుర్తి ఎస్సీ బాలుర వసతిగృహం ఎదుట సిఐటియు బజారు హమాలీ వర్కర్స్ యూనియన్ నూతన కార్యాలయాన్ని బుధవారం పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,కార్మికులతో కలిసి రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మట్లాడుతూ కార్మిక రంగానికి తనవంతు సహాయ సహకారాలు సదా అందిస్తామన్నారు.అనంతరం కర్నూలు మాజీ ఎమ్మెల్యే సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు గఫూర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ అసంఘటిత రంగ హమాలీలకు సమగ్ర చట్టం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ శివరాముడు,ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,క్రిష్ణగిరి ఎంపిపి కంగాటి వెంకటరామిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న, పట్టణ కార్యదర్శి వెంకటనాయుడు,సిపిఎం నాయకులు నగేష్,సిఐటియు నాయకులు అంజిబాబు,గౌసుదేశాయ్, నాగేశ్వరరావు,జిల్లానాయకులు ప్రభాకర్,మండల నాయకులు రాజు,గోపాల్,రాముడు,మారెన్న, పెద్దయేసు, మద్దయ్య,ప్రతాప్,చిన్న యేసు,మల్లి,సత్యం,మాదులు,పెద్దన్న,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగానికి 9 గంటల విద్యుత్ సరఫరా అందించాల్సిందే...

**కౌతాళం, అక్టోబర్11, ప్రభాతవార్త ;** వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వ్యవసాయ రంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం తగదని తెలుగురైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్‌చారి ఉజ అల్లూరి వెంకటపతిరాజు అన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని ఎరిగేరి గ్రామంలో విచ్చలవిడిగా విద్యుత్ కోతలపై ఎరిగేరి గ్రామ రైతులు, టీడీపీ పార్టీజిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్పతో కలిసి భారీ ఎత్తున ధర్నా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, క్లస్టర్-3 ఇన్‌చార్జి అల్లూరి వెంకటపతిరాజు ఈ ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పంటలు పూత కాయ దశలో ఉన్నాయని, వర్షాలు లేకపోవడతో కొంతమంది రైతులు బోరు, ఎల్లెల్సీ కాలువలు ద్వారా పంటకు నీరు పెడదామనుకుంటే రోజుకి 9 గంటలు కరెంట్‌లో 4 గంటలు కోత విధిస్తూ ఈ వైసీపీ ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. అసలే వర్షాలు లేక రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని, ఇలాంటి తరుణంలో విద్యుత్ కోతలు విధించడం భావ్యం కాదన్నారు. గురువారంలోపు 9 గంటల విద్యుత్‌ను అందించకపోతే ఆదోని డీఈ, కర్నూలు ఎస్ఈ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమానికి విద్యుత్, రెవెన్యూ, పోలీసు యంత్రాంగం వచ్చి రేపటి నుంచి కరెంట్ కోతలు లేకుండా అందిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా కార్యక్రమాన్ని వారు వివరమించారు. ఈ కార్యక్రమంలో ఎరిగేరి గ్రామ టీడీపీ నాయకులు రామలిగ,బోయ బసవరాజు, స్వామి, రమేష్, నగేష్, రామాంజులు, డేవిడ్, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.

# తుంగభద్ర డ్యాం అధికారుల నిర్ణయం రైతులకు శాపం

**ఆదోనిలీగల్, అక్టోబర్11, ప్రభాతవార్త ;** తుంగభద్ర డ్యాం అధికారుల నిర్ణయం రైతులకు శాపంగా మారిందని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్‌ఏవీఎఫ్) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణ, ఖాజా అన్ననరు. ఈ మేరకు బుధవారం వారు విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్ముకుని మూడు లక్షల ఎకరాల్లో పత్తి, మిరప, వరి మొదలైన పంటలను రైతులు వేయడం జరిగిందన్నారు. టీబీ డ్యాం అధికారులు నవంబర్ 10వ తేదీ వరకు మాత్రమే ఎల్ఎల్‌సీకి నీరు అందిస్తామని చెప్పడం రైతులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి నీరు అందించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాయకులు, అధికారులు స్పందించి మార్చి వరకు నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరాముడు, రవీంద్ర, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసా కేంద్రాలను తనిఖీచేసిన జిల్లా వ్యవసాయాధికారి

**అవుకు,అక్టోబర్11,ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రైతుభరోసా కేంద్రం-2ను జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు బుధవారం తనిఖీ చేశారు.ఈ తనిఖీలో భాగంగా జిల్లా వ్యవసాయాధికారి మరియు వ్యవసాయ సహాయకుల సంచాలకులు సుధాకర్ రైతు భరోసా కేంద్రం నందు అందుబాటులో గల యూరియాను మరియు ఇతర ఎరువులను పరిశీలించారు.రైతులకు యూరియా ఎరువు కొరత రాకుండా చూడాలని వ్యవసాయ సహాయకులను ఆదేశించారు.అలాగే ఈక్రాఫ్,ఈకేవైసీ చివరి తేది 12/10/2023అని తెలియజేశారు.అలాగే ఈకేవైసీని త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.అలాగే మండలంలోని రైతులందరూ తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అబ్దుల్‌హక్ మరియు వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

# వైయస్ఆర్ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**నంద్యాల సిటి, అక్టోబరు 11, ప్రభాతవార్త:** పేదలు, బడుగు, బలహీనవర్గాలు ఎక్కువగా నివిసించే వైయస్ఆర్ నగర్‌పై ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి,మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు 38వ వార్డు కౌన్సిలర్ సావిత్రమ్మ, వైకాపా వార్డు ఇంచార్జీ టివి రమణలు తెలిపారు. బుధవారం వైయస్‌నగర్‌లో రూ.70 లక్షలతో నిర్మించే డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా భూమి పూజ చేశారు. వైయస్ఆర్‌నగర్‌లో సిసి రోడ్లు, డ్రైనేజీ కాల్వలు ఇతర అభివృద్ధి పనులకు అధిక నిధులను మున్సిపల్ చైర్మన్ కేటాయిస్తుండడంతో వార్డు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఇప్పటికే వైయస్ఆర్‌నగర్‌తో పాటు నందమూరినగర్‌లో సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేసినట్లు కౌన్సిలరు సావిత్రమ్మ, టివి రమణ దంపతులు చైర్‌పర్సన్‌కు వివరించారు. పలు కాలనీల్లో సిసి రోడ్ల నిర్మాణానికి, డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో చైర్‌పర్సన్ స్పందించి వైయస్ఆర్ నగర్ అభివృద్ధికి ఏ పనులు అవసరమవుతాయో గుర్తించి ప్రతిపాదనలు తయారు చేయాలని మున్సిపల్ డిఈ జయభారత్‌రెడ్డికి తెలిపారు. చైర్ పర్సన్ కాలనీలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు అంకాలయ్య, రహిమాన్, సచివాలయ సిబ్బంది, శివారెడ్డిలు పాల్గొన్నారు.

# సృజనాత్మకతకు చిత్రలేఖనం దోహదం చేస్తుంది

**నంద్యాల, అక్టోబరు 11, ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వారిలో దాగి వున్న కలలను వెలికితీయడానికి చిత్రలేఖనం పోటీలు దోహదపడతాయని జిల్లా రెవిన్యూ అధికారి బెజ్జం పుల్లయ్య పేర్కొన్నారు.బుధవారం నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్ నందు నంది విజ్ఞాన వేదిక అధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెమోంటోలు ప్రధానం చేశారు. డిఆర్వో పుల్లయ్య, కమిషనరు రవిచంద్రారెడ్డిలు పాల్గొన్నారు. రామరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 1,2,3 తరగతుల వారు వారికి నచ్చిన చిత్రాన్ని గీశారు. 4,5,6,7 తరగతుల విద్యార్థులకు పర్యావరణ పకృతి అనే అంశంపై, 8,9,10 తరగతుల విద్యార్థులకు మతసామరస్యం అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. దాదాపు 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు మెమోంటోలు బహుకరించారు. కార్య క్రమంలో గోపాల్, గురు స్వామి, క్రాంతికుమార్, నగేష్,సాయిబాబ, వెంకటరమణ, డ్రాయింగ్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ అర్థరైటిస్ సందర్బంగా ఉచిత వైద్యశిబిరం

**కర్నూలు అర్బన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** కర్నూలు నగరం కొత్తబస్టాండ్ సమీపంలోని జమ్‌కేర్ కామినేని హాస్పటల్‌లో 12వ తేది ఉదయం 10.30 ఉచిత అర్థరైటిస్ స్క్రీనింగ్ నిర్వహించనున్నట్లు ప్రముఖ అర్థో ఫెడిషియన్ డా.సివిఎస్ రవిబాబు, మెడికల్ డైరెక్టరు డా.చంద్రశేఖర్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 3 వేల విలువైన పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరంలో అర్థోఫెడిక్ కన్సల్టేషన్, ఫిజియోథెరపి కన్సలేషన్, ఎక్స్‌రే బోన్ మినరల్ డెన్సిటి (బిఎండి) బిఎంఐ స్క్రీనింగ్, బిపీ చెకప్, షుగర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఉన్న ఆరోగ్య సమస్యలపై పరీక్షలు సలహాలు, సూచనలు పొందవచ్చని జమ్‌కేర్ కామినేని ఆసుపత్రివారు తెలిపారు.

# రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో క్రీడాకారులకు శిక్షణా కార్యక్రమం ప్రారంభం - జిల్లా చైర్మెన్ నాగిరెడ్డి

**పగిడ్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్త :** రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో క్రీడాకారులకు శిక్షణా కార్యక్రమాన్ని ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి స్థానిక జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ క్రీడాకారులకు శిక్షణ ఎంతో అవసరమనీ, ప్రతినిత్యం శిక్షణ పొందిన వారే పోటీలో తమ ప్రతిభను నిరూపించుకోవడంతోపాటు క్రీడాకారులుగా రాణించవచ్చనీ జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు.. కర్నూలు ఉమ్మడి జిల్లా స్థాయి జూనియర్ విభాగంలో ఖో-ఖో అసోసియేషన్ అధ్వర్యంలో జరిగిన ఎంపిక కాబడిన వారు చిత్తూరు జిల్లా యాదమర్రి ఈనెల 19నుండి జచగబోయే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెరుమాల శేషన్న, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీధర్‌కుమార్, క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి, ఖో-ఖో క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసమే జగనన్న ఆరోగ్యసురక్ష....

**నందవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని మండల పరిషత్ అధికారి దశరథరామయ్య పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దకొత్తిలి గ్రామంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శివన్న ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది పేదలు మెరుగైన వైద్యసేవలు అందుకోలేక పోతున్నారని దాన్ని దృష్టిలో పెట్టుకొని జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.7 రకాల వైద్యసేవలతో పాటు వారికి అవసరమైన మెరుగైన వైద్యసేవలు కూడ ఆరోగ్యశ్రీ ద్వారా అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అనంతరం వైద్యాధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ స్టాల్స్‌ను పరిశీలించారు. పిల్లలకు, బాలింతలకు, గర్భిణి స్త్రీలకు రక రకాల పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మంచి ఆరోగ్యం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారులు అంగన్‌వాడీ కార్యకర్తలు గాయిత్రీ, హేమలత, రాధ, రేణుక, మేరి, గ్రామ వైసీపీ నాయకులు రఘు, విరుపాక్షిరెడ్డి, నరసింహులు, చిన్నకొత్తిలి సోమన్న, గ్రామ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# డంప్‌యార్డు పొగ వాసన నుండి కాపాడండి

**నందికొట్కూరు,అక్టోబర్ 11,ప్రభాతవార్త:** పట్టణానికి అత్యంత సమీపంలో డంపయార్డు ఉండడంతో దానిని నుండి ధుర్వాసన ఆకతాయిలు నిప్పు పెట్టడంతో అక్కడి నుండి వచ్చే వాసనతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లుగా సమీప కాలనీవాసులు తెలిపారు. గతంలో తక్కువ జనాభా ఉన్న సమయంలో దాదాపు 80 సెంట్లలో డంప్‌యార్డు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పట్టణ విస్తీర్ణం పెరగడమే కాకుండా అందుకు తగ్గట్టు జనాభా కూడా భారిగా పెరిగిందని డంప్ యార్డుకు దగ్గరగా కాలనీలు ఏర్పడ్డాయయని యార్డు నుండి వాసనతో ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని కావున పెరిగిన పట్టణ విస్తీర్ణం, జనాభాను దృష్టిలో పెట్టుకొని డంప్ యార్డును దూర ప్రాంతానికి మార్చాలని ప్రజలు కోరారు. మంగళవారం రాత్రి కొంత మంది ఆకతాయిలు యార్డుకు నిప్పు పెట్టడంతో దట్టమైన పొగలు రావడంతో స్తానికులు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే ఆయన స్పంధించి ఫైరింజన్ తెప్పించి మంటలను ఆర్పివేయించారు.

# సొసైటిల ద్వారానే వెదుర్లు కొనుగోలు చేయాలి

**బండిఆత్మకూరు, అక్టోబరు 11, ప్రభాతవార్త:** సొసైటిల ద్వారానే వెదుర్లు కొనుగోలు చేయాలని బుధవారం మండలంలోని బండిఆత్మకూరు మజరా గ్రామం ఎరుకల కాలనీలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి అన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఏవరైనా అనుమతులు లేకుండాల అడవుల్లోకి ప్రవేశించి వెదుర్లు,చెట్లు నరికివేత చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సొసైటిల ద్వారానే వెదుర్లు కొనుగోలు చేయాలని తెలిపారు. కులవృత్తులమీద అధారపడి జీవించేవారు 15 మందితో సొసైటి రిజిష్టర్ చేయించుకోవాలని తద్వారా ప్రభుత్వం ద్వారా తక్కువ ధరలకు వెదుర్లు లభిస్తాయని తెలిపారు. అయితే గ్రామంలో కొందరు తమకు ఉపాధికల్పించాలని తెలిపారు. దీంతో నాసిర్‌యూ స్పందిస్తు ఉపాధిహామి జాబ్‌కార్డులు ఇప్పించేందుకు ఎంపిడిఓతో మాట్లాడి జాబ్‌కార్డులు ఇచ్చేలా చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పెద్దాసుపత్రి సెక్యూరిటిగార్డు ఆత్మహత్యయత్నానికి కారకులైన ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలి

**కర్నూలు అర్బన్, అక్టోబరు 11, ప్రభాతవార్త:** ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సెక్యూరిటిగార్డుగా పనిచేస్తున్న వద్దె పద్మావతీ ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ ఎస్ఐ వేధింపులు తాళలేక ఆత్మహత్యకు ప్రయత్నించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెను సిఐటియు నగర అధ్యక్ష కార్యదర్శులు అబ్దుల్‌దేశాయ్, విజయ రామాజనేయులు పరామర్శించి ఆత్మహత్య చేసుకోవడానికి గల కారణాలను వారు తెలుసుకొని మాట్లాడుతూ పెషెంట్లకు అంటెండర్లకు రక్షణ భద్రత కోసం సెక్యూరిటిగార్డును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చాల ఏజెన్సీలు హాస్పటల్ అధికారులు సెక్యూరిటితో పనిచేయించుకున్నా ఎటువంటి ఇబ్బందులు కలుగలేదన్నారు.అయితే రెండు సంవత్సరాల క్రితం టెండర్ దక్కించుకున్న ఎక్స్‌పర్ట్ ఏజెన్సీ రావడంతోనే అవినీతికి పాల్పడుతూ పనిచేస్తున సెక్యూరిటిగార్డ్స్ భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. అక్రమంగా తొలగించి వారి స్థానంలో పర్మనెంటు ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసి లక్షల రూపాయలు వసూలు చేసుకొని అవినీతికి పాల్పడిందని గుర్తుచేశారు. అగ్రిమెంట్‌లో ఉన్న ప్రకారం సెక్యూరిటీ గార్డుకు, సూపర్‌వైజర్లకు సరైన జీతం ఇవ్వకుండా తక్కువ ఫిఎఫ్ చెల్లిస్తు మోసం చేస్తుందన్నారు. ఈ ఏజెన్సీ వచ్చిన తరువాతనే కొంతమంది తమకు అనుకూలమైన సూపర్‌వైజర్లకు ఎస్ఐగా ప్రమోషన్ ఇచ్చి కార్మికులను భయపెడుతూ నోరు నొక్కుతున్నారని విమర్శించారు. ఈఎస్ఐలు హక్కులు అడిగినా కార్మికులపై వేధింపులకు పాల్పడుతూ తొలగించిన వారి స్థానంలో డబ్బులు తీసుకొని కొత్తవారిని ఎక్కిస్తు ఏజెన్సీకి ఆదాయం తెచ్చిపెడుతుందన్నారు. వీరు ఏజెన్సీ ఇచ్చిన అధికారాన్ని అసరగా తీసుకొని మహిళా సెక్యూరిటి గార్డుపై ఉద్దేశ్యపూర్వకంగా లేని తప్పులను అపాదిస్తు భయపెట్టి లొంగదీసుకుంటున్నారని ప్రచారంలో ఉందని గుర్తుచేశారు. వద్దే పద్మావతీలు చాల కాలం నుండి శారీరకంగా లొంగదీసుకోవాలన్న ఉద్దేశ్యంతో రవితేజ, ఫిరోజ్‌ఖాన్‌లు ఆమె తప్పు చేయకపోయినా సూపర్‌వైజర్ రాముకు క్షమాపణ చెప్పించడం జరిగిన విషయంలో డబ్బులు తీసుకున్నవారి పక్కన ఉన్నావనే నేపంతో వారి ఫిఫ్ట్‌లలో లేకపోయినా ఏజెన్సీఎస్ఐ మురళిపై ఒత్తిడి తెచ్చి ఆమెతో క్షమాపణ లేటర్ రాయించుకొని అవమానపరుస్తు తప్పుచేసిన వారినే కాకుండా ఫనిస్మెంట్ కింద ఈమెకు వేరేచోట డ్యూటి కేటాయిస్తు నీవు అక్కడ డ్యూటికైనా వెళ్లాలి, మాకైనా లొంగిపోవాలి లేదా మేం ఎండిగారికి చెప్పి నిన్ను డ్యూటి తొలగిస్తామని వేధిస్తున్నారని చెప్పిందన్నారు. భర్త మరణంతో కుటుంబపోషణ కోసం పిల్లల కోసం పనిచేస్తున్న ఆమెపై రవితేజ, ఫిరోజ్‌ఖాన్‌లు ఉద్దేశ్యపూర్వకంగానే చేస్తున్న వేధింపులక భరించలేక ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు వారిపై పోలీస్ అధికారులు, ఆసుపత్రి అధికారులు తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయమని వేడుకుంటుందన్నారు. లేనిపక్షంలో ఉద్యమిస్తామని సిఐటియు కార్యకర్తలు హెచ్చరించారు.

# నాబార్డు ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల సమావేశం

**కర్నూలుకలెక్టరేట్, అక్టోబర్11, ప్రభాతవార్త:** నాబార్డు డీడీఎం ఎం.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఈడీఏపీఎఫ్‌పీఎస్ ఉమాదేవి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాలోని టమోట మరియు ఉల్లి రైతులకు నష్టాలు జరగకుండా వాటి ధరలు తగ్గినప్పుడు ఆ ఉత్పత్తులను ప్రాసెసింగ్‌చేసి మంచి ధరకు అమ్ముకునే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు.అందులో భాగంగా రైతులకు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు సోలార్ డ్రయర్స్‌ను సబ్సిడీ కింద ఇవ్వడం జరిగిందని ధర తగ్గిన ఉల్లి మరియు టమోట ఉత్పత్తులను వీటి ద్వారా డ్రైచేసి మంచి ధరకు అమ్ముకునే అవకాశం కల్పించింది.వీటిని కొనేటటువంటి కంపెనీలను కూడా రైతుల దగ్గరకు పంపించడం జరిగిందని తెలిపారు.అనంతరం లీడ్ బ్యాంకు మేనేజర్ రామచంద్రరావు మాట్లాడుతూ ప్రయారిటీ,నాన్ ప్రయారిటీ లోన్ల గురించి తెలిపారు.అలాగే ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు బ్యాంకుల దగ్గర ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ సుభాష్ రైతు సంఘాల్లోని పంట ఉత్పత్తులను ప్రాసెసింగ్‌చేసి అమ్మడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.జిల్లాలో ఎంపికచేసిన మండలాల్లో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు.నాబార్డు డీడీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నాబార్డు ద్వారా అమలవుతున్న వాటర్‌షెడ్స్,టీడీఎఫ్ రైతు సంఘాల ఏర్పాటు వంటి కార్యక్రమాలు ప్రగతి గురించి జిల్లా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులు,ఉద్యానవనశాఖ అధికారులు,ఫైనాన్స్ మరియు మార్కెటింగ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివి

**పత్తికొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త :** పంచాయతీ కార్మికుల సేవలు ఎనలేనివని పత్తికొండ మేజర్ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నరసింహుడు అన్నారు. బుధవారం పంచాయతీ కార్మికులకు సబ్బులు,కొబ్బరినూనె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు బాగుంటేనే పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీలో ప్రజలందరు బాగుంటారన్నారు. పంచాయతీ కార్మికులు గ్రామంలో వీధుల్లో డ్రైనేజీ కాలువలు,రోడ్డుపై చెత్తాచెదారం శుభ్రపరిచే కార్యక్రమాల్లో పంచాయతీ కార్మికుల ముఖ్యపాత్ర పోషిస్తున్నారన్నారు. వీధుల్లో పరిశుభ్రత పనులపై ఈఓ,సూపర్‌వైజర్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. రోడ్డుపైన బండ్లు పెట్టడం వల్ల ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని కావున అట్టివారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ చిన్నయ్య,నాగులాల్,మరిస్వామి,సతీష్, నాగేష్ తదితరులున్నారు.

# ఇదెక్కడి చోద్యం అయ్యా..!

**(తరువాయి)** మధ్యాహ్న భోజనం పథకం అమలులో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడం కోసం ఏర్పాటు చేసిన ట్యాంకులను శుభ్రం చేయకుండ వదిలేశారు. దుమ్ము, దూళితో ఉన్న ట్యాంకుల నీటిని వినియోగిస్తూ పిల్లల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ప్యాపిలి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నరీతిలో ఉన్న పరిస్థితులపై ప్రభాతవార్త కథనం. మండల కేంద్రమైన ప్యాపిలిలో బాలికల ఉన్నతపాఠశాలలో వందలాది మంది విద్యార్ధినీలు విద్యను అభ్యసిస్తున్నారు. పాఠశాల పేరులో ఉన్నతం ఉంది కాని చదువులో మాత్రం గుండుసున్నాగా మారింది. పాఠశాలలో గత ఏడాది పదవతరగతి పలితాలలో తక్కువ ఉత్తీర్ణత శాతాన్ని నమోదు కావడం విశేషం. పాఠశాలకు వచ్చిన విద్యార్ధీనీలు మద్యలో ఇంటికి వెళ్లకుండ ఉండటం కోసం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనం పథకం పిల్లలకు కడుపు నింపక పోయినప్పటికి నిర్వాహకులకు మాత్రం కాసులను కురిపిస్తోంది. పాఠశాలలో మెను ప్రకారం మద్యాహ్న భోజనం వడ్డించక పోవడం, ఉడకని అన్నం, రుచిలేని పప్పు, కుళ్లిన గుడ్లు పెట్టడం వల్ల భోజనం చేయడానికి విద్యార్ధీనీలు ఆసక్తి చూపడం లేదు. పాఠశాలలో 60శాతం మంది విద్యార్ధీనీలు ఇంటి నుండే భోజనంను తీసుకుని వెళ్ళుతుండగా, కేవలం 40 మంది విద్యార్ధీనీలు మాత్రం చేసేదేమి లేక మధ్యాహ్న భోజనాన్ని భుజిస్తున్నారు. కాని రికార్డులలో మాత్రం పిల్లలందరు భోజనాన్ని భుజిస్తున్నట్లు చూపి నిధులను స్వాహ చేస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అయ్యవార్లు మాత్రం పాఠశాలకు వచ్చామా వెళ్ళామా అన్నరీతిలోనే విధులను నిర్వహిస్తున్నారు. పిల్లలకు తాగడానికి, వంటలు చేయడానికి అవసరమైన నీటి కోసం పాఠశాల పైభాగాన నీటి ట్యాంకులను ఏర్పాటు చేశారు. కాని ట్యాంకులను మాత్రం శుభ్రం చేయడంలేదు. దీనితో ట్యాంకులు దుమ్ము దూళితో నిండిపోయి చెత్తకుప్పలను తలపిస్తున్నాయి. పాచితో ఉన్న ట్యాంకులలో నింపిన నీటితోనే వంటలు చేయడంతో పాటు విద్యార్ధీనీలకు తాగడానికి కలుషితమైన నీటిని అందిస్తున్నారు. పాఠశాలలో క్రీడల ఊసే లేదు. బోరు నుండి నీటిని విద్యార్ధీనీలే మోసుకొని రావడం దారుణం. నీటిట్యాంకులు నిరూపయోగంగా మారి శిలావిగ్రహల్లా దర్శనమిస్తున్నాయి. పేరుగొప్ప ఊరు దిబ్బ అన్నవిధంగా పేరుకు ఉన్నతపాఠశాల కాని పాఠశాలలో మాత్రం అన్ని సమస్యలే అన్న పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాల నిర్వహణ లోపాల వల్ల ఈ ఏడాది పదవతరగతిలో ఉత్తీర్ణత శాతం తక్కువగా వస్తుందేమోనన్న అనుమానాలను తల్లితండ్రులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి బాలికల ఉన్నత పాఠశాలలో నీటి ట్యాంకులను శుభ్రం చేయడంతో పాటు మెను ప్రకారం విద్యార్ధీనీలకు భోజనాన్ని అందించి, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని తల్లితండ్రులు కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఇంటి వద్దకే వైద్యం



బేతంచెర్ల, అక్టోబర్11,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పేద ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇంటి వద్దకే వైద్యం అందించడం జరుగుతుందని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని గూటుపల్లెలో సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలో ఆశావర్కర్లు,వలంటరీలు వైద్య సిబ్బంది ద్వారా ఇప్పటికే వైద్యపరీక్షలు నిర్వహించి నమోదుచేసిన వారి వారి వ్యక్తిగత ఆరోగ్య నివేదికలను తగిన ఔషధాలను అందజేయడం జరిగింది.ఆశావర్కర్లు,సచివాలయ సిబ్బంది,వలంటరీలు జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రభుత్వం పేదల వైద్యం కోసం అమలు చేస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ,మాతా శిశుసంరక్షణ పథకాలతోపాటు ఇతర పథకాల పై అవగాహన పెంచాలని సూచించడం జరిగింది.ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రంగస్వామి,రహిమాన్‌పురం సర్పంచ్ ప్రమీలమ్మ,గూటుపల్లె వెంకటస్వామి,గూని నాగరాజు,బాబుల్‌రెడ్డి,వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు ఓ వరం



వెలుగోడు, అక్టోబర్ 11,ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి అందరికి వైద్యం అంధించాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరం లాంటిదని శ్రీశైలం నియోజకవర్గం వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని 2వ సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెరుగైన వైద్య సేవలు అంధించేందుకు ప్రజల వద్దకే వైద్యులు వచ్చారని ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని అవసరమైన దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ప్రజలకు అందుబాటులో వైద్యం అందాలని రూ.6.10కోట్లతో 30 పడకల ఆస్పత్రిని వెలుగోడులో నిర్మించారని, అలాగే వేల్పనూరులో వైద్యశాల నిర్మాణం జరగుతున్నదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.పి.లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జైపాల్, వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు నసీరుద్దీన్, శంకర్‌నాయక్, తెలుగు రమణ, నాగేశేషులు తదితరులు పాల్గొన్నారు.

## రబీసీజన్‌కు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలి



దేవనకొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త : రబీ సీజన్ ప్రారంభం నేపథ్యంలో బోరు బావుల కింద అలాగే వివిధ సాగునీటి సదుపాయాల నేపథ్యంలో వెంటనే వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్,మండల కార్యదర్శి మహబూబ్ భాషా,సిఐటియు మండల కార్యదర్శి అశోక్‌లు డిమాండ్ చేశారు. రైతు వ్యవసాయ కార్మిక సంఘం ఆద్వర్యంలో బుధవారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబరు మాసంలో విరివిగా వేరుశనగ విత్తనాలు వేస్తారని అదను ఉన్న సమయంలో విత్తనాలు వేయడం ద్వారా దిగుబడి వస్తుందని కావున వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయాలని కోరారు. అలాగే కరువుకు సంబంధించిన సమగ్ర నివేదికను ప్రభుత్వానికి పంపి కరువు ప్రాంతంగా మండలాన్ని ప్రకటించి మండల రైతాంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యూసుఫ్ భాష,లక్ష్మిరెడ్డి,నాగేష్,సుధాకర్,రవి, రంగస్వామి,లక్ష్మన్న తదితరులున్నారు.

## సెల్ ఫోన్లు వదిలి క్రీడారంగంలో రాణించాలి-ఎం.ఇ.ఓ.



నందికొట్కూరు,అక్టోబర్ 11,ప్రభాతవార్త: విద్యార్థులు తమ భవిషత్తు కోసం సెల్ ఫోన్లు వదిలిపెట్టి క్రీడారంగంలో రాణించాలని యం.ఇ.ఓ.ఫైజున్నిసా బేగం తెలిపారు. బుధవారం స్థానిక శ్రీనవనంది హైస్కూల్ నందు అండర్ 14 మరియు 17 ఉమ్మడి జిల్లా స్థాయి జూడో ఎంపిక పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు చదువుతో పాటు గేమ్స్‌లలో పాల్గొంటే సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండడమే కాకుండా మనస్సు కూడ ప్రశాంతంగా ఉంటుందన్నారు. గత 20 సంవత్సరాలుగా జూడో క్రీడను అభివృద్ధి చేయటం జరుగుతున్నదని జూడో రాష్ట్రస్థాయి కార్యదర్శి బి.శ్రీధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం భాధ్యులు ప్రభాకర్, నంద్యాల జిల్లా శాప్ కో-ఆర్టినేటర్ ఎస్.రవికుమార్, రాష్ట్ర ఫిట్ ఇండియా కోఆర్డినేటర్ బి.విశ్వనాథ్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీమతి డోర్తి, బాస్కర్‌రెడ్డి, నాగేంద్ర, వ్యాయామోపాధ్యాయులు, దాదాపు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్‌లోని శ్రీరామాలయంలో ప్రత్యేక పూజలు



పగిడ్యాల, అక్టోబరు 11,ప్రభాతవార్త : మండల పరిధిలోని నెహ్రూనగర్‌లో వెలసిన శ్రీరామాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసిరాజు హేమసుందరరాజుఆయన భార్య కాసిరాజు చరితమ్మ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జైలు నుంచి విడుదల కావాలనీ కోరుతూ బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు లోకానందరెడ్డి, రామిరెడ్డి,నరసింహారెడ్డి, పోతుల వెంకటరా ముడు, బక్కన్న, పక్కీరయ్య, ఉక్కుసోమన్న, జల్లి శేఖర్, గంగాధర్, గంగన్న, వంశి, నాగదేవుడు, పాలమర్రి నాగరాజు తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలు సృష్టికి మూలం



నందవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త: ఆడపిల్లలు సృష్టికి మూలం..ఆడపిల్లలు సృష్టికి ఆరాధ్య దైవం అని ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగులదిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అధ్వర్యంలో అంతర్జాతీయ బాలల దినోత్సవాన్ని పురష్కరించుకొని విద్యార్థులకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ఆర్డీటి ఎం ఎన్ డి ఈ డైరెక్టరు హరినారాయణ హాజరయ్యారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ఆడపిల్లలు లేని ఇల్లు చందమామ లేని అకాశంలాంటిదన్నారు. ఈసందర్భంగా బాలికలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఆర్డీటి కో అర్డినేటర్ సుబ్రమణ్యం, ప్రతాప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత



చాగలమర్రి, అక్టోబర్11,ప్రభాతవార్త: బాలికల సంరక్షణ కోసం విద్యార్థుల తల్లిదండ్రుల తోపాటు ఉపాధ్యాయులు,అంగన్‌వాడీ కార్యకర్తలు వారి సంరక్షణ కోసం బాధ్యత తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు జిల్లా అధికారిణి నిర్మల కోరారు.మండల కేంద్రమైన చాగలమర్రిలోని కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ సంస్థ అక్టోబర్ 11వ తేదిన ప్రపంచ బాలికల దినోత్సవంగా గుర్తించిందన్నారు.ప్రతిఒక్కరు బాలికల సంరక్షణ కోసం అన్ని రంగాల్లో గుర్తించి ముందుకు వెళ్లే విధంగా తోడ్పాటునందించాలన్నారు.తల్లిదండ్రుల సహకారంతోపాటు ప్రతిఒక్కరు వారికి తోడ్పాటు నందించాలన్నారు.ఉమెన్ వెల్ఫేర్ పరిరక్షణ కోసం మాక్ అసెంబ్లీ,మాక్ పార్లమెంట్ ద్వారా చట్టాల గురించి అవగాహన కల్పించాలన్నారు.బాల్య వివాహాలు ప్రోత్సహించరాదని వాటి వల్ల జరిగే నష్టాలను విద్యార్థి దశ నుంచే బాలికలకు వివరించాలన్నారు.జిల్లాలోని 99 అంగన్‌వాడీ సెంటర్లకు రూ.50లక్షలు నాడునేడు కింద విడుదలయ్యాయరన్నారు. కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ సునీత,అంగన్‌వాడీ ఇన్‌చార్జ్ సూపర్‌వైజర్ రషీదా బేగం,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలికలు దేశ సంపద

-రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ మాజీ సభ్యురాలు



నంద్యాల హాస్పటల్, అక్టోబరు 11, ప్రభాతవార్త: నంద్యాల పట్టణం నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అధ్వర్యంలో నేడు అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మాజీ సభ్యురాలు వై రాజేశ్వరమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని బాలికలతో ఆమె మాట్లాడుతూ నేడు బాలికలు దేశ సంపద అని నేడు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి బాలికల హక్కుల దినోత్సవాన్ని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలను (విద్య,పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ హింస)పై వివక్షతపై అవగాహన పెంచడం ఈదినోత్సవ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి కార్యదర్శి గద్దం సుబ్బరాయుడు, ఎన్ఐపి రాజు, నాగలక్ష్మీ, లక్ష్మీదేవి, ఉశేన్‌బి, రేవతి, విద్యార్తినిలు పాల్గొన్నారు.

# వనరులు ఉన్నా ఉపయోగించుకోని పాలకులు..

:- మూడోరోజు కదం తొక్కిన రైతులు



ఆలూరు,అక్టోబరు 11,ప్రభాతవార్త : ఆలూరు ప్రాంతానికి వనరులు ఉన్నా పాలకులు,అధికారులు ఉపయోగించుకోవడం లేదని ఏపి రైతుసంఘం(ఏఐకెఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఏపి రైతుసంఘం ఆద్వర్యంలో చేపట్టిన రైతు పాదయాత్ర బుధవారం మూడోరోజు పెద్దహోతూరు నుండి ఆలూరుకు చేరుకోగా సిపిటియు,ఐద్వా మహిళా సంఘం,సిపిఐ నాయకులు మద్దతు తెలిపారు. ముందుగా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి రైతుసంఘం నాయకులు పూమాలలు వేసి నివాళులర్పించారు. పాదయాత్రతో తహాశీల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యం వల్ల ఆలూరు ప్రాంతం అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. వేదావతి(హగరి) నది నుండి ఏటా వందల క్యూసెక్కుల నీరు తుంగభద్ర నదిలో కలిసి వృధాగా పోతున్నాయని రిటైర్డ్ ఇంజనీరు సలహా మేరకు వేదావతి ప్రాజెక్టు ద్వారా 8క్యూసెక్కుల నీరు నిల్వ చేసుకుని 80వేల ఎకరాలకు సాగునీరు,253గ్రామాలకు తాగునీరు అందించవచ్చని వామపక్షాలు,రైతుసంఘా పోరాటాలు,పాదయాత్రలు, ఆందోళనలు చేపట్టి ప్రభుత్వాల దృష్టికి తీసుకెళితే గత టిడిపి ప్రభుత్వం రూ.1925కోట్ల నిధులు మంజూరు చేసిందని ప్రస్తుత వైసిపి ప్రభుత్వం నిధులను రూ.1600కోట్లకు,నీరు 3.4క్యూసెక్కులకు కుదించి ఆర్బాటంగా పైప్‌లైన్ పనులు చేపట్టి నిధులు లేక గుత్తేదారు పనులు ఆపేసినట్లు తెలిపారు. ఆగిన ప్రాజెక్టు పనులను ప్రారంభించి నష్టపోతున్న రైతాంగానికి ఎకరాకు రూ.30లక్షలు లేదా భూమికి భూమి ఇచ్చిన్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలన్నారు. జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వెంకటేశులు, రామకృష్ణలు మాట్లాడుతూ వేదావతి ప్రాజెక్టు పూర్తి చేస్తే జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజానీకానికి జీవనోపాదికి ధోకా ఉండదన్నారు. నియోజకవర్గ ప్రాంతంలో నీటి ప్రాజెక్టులు,పరిశ్రమలు లేకపోవడంతో చదువుతున్న యువత ఉపాధి కొరకు పక్క రాష్ట్రాలకు వెళ్తున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. పాలకులు హామీలకే పరిమితమవుతున్నారని ఆలూరు ప్రాంతానికి టమోటా జ్యూస్ కంపెనీ,జింకల పార్కు రైతులకు కళగానే మిగిలిపోయాయన్నారు. మండల పరిధిలోని అంగస్కల్ గ్రామంలో అప్పుల భాదతో రైతు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంటే ప్రభుత్వ అధికారులు తొంగి చూడకుండ నిద్రపోతున్నారా అని మండిపడ్డారు. అనంతరం తహాశీల్దార్ రామాంజనేయులుకు వినతిపత్రం అందచేశారు. తహాశీల్దార్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజల ప్రయోజనం కొరకు పోరాడుతున్న రైతుసంఘం నాయకుల వినతిని ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి నారాయణస్వామి,కృష్ణ, షాకీర్,నాగరాజు,రైతుసంఘం ఆలూరు,హాలహర్వి,హొళగుంద మండలాల కార్యదర్శులు ఈరన్న,ధనుంజయ,వెంకటేశులు,సిపిఐ జిల్లా నాయకులు భూపేష్,మండల కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి మండల నాయకులు శివ,ఐద్వా మండల అధ్యక్ష, కార్యదర్శులు రత్నమ్మ,శేఖున్‌బీ,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు గోవర్ధన్, మైనా,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పోతురాజు,రవి,గిరి, బసవరాజు, హమాలీ సంఘం నాయకులు నాగరాజు,రైతులు పాల్గొన్నారు.

## నాడు నేడు పనులు వేగవంతం చేయండి

### పాఠశాలల్లో ప్రమాదాలు జరగకుండా సేఫ్టీ ఆడిట్ నివేదిక ఇవ్వాలి - జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, అక్టోబరు 11, ప్రభాతవార్త : అంగన్వాడీ కేంద్రాల్లో నిర్మిస్తున్న అదనపు తరగతి గదులను నవంబర్ 10 వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నాడు-నేడు ఫేజ్-2 పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అలాగే 92 అంగన్వాడీ కేంద్రాల్లో చేపడుతున్న మరమ్మతులకు సంబంధించి 10 మండలాల్లో పూర్తి అయ్యాయని, మిగిలిన 12 మండలాల్లో కూడా వారం రోజుల్లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తి అయ్యాక వాటిని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులకు అప్పగించాలని అధికారులకు సూచించారు.అదనపు తరగతి గదుల నిర్మాణాలకు సంబంధించి 312 పాఠశాలల్లో 1312 అదనపు తరగతి గదులు నిర్మించడం జరుగుతోందని, ఇందులో బేస్మెంట్ స్థాయిలో ఇంకా 43 ఉన్నాయని, వాటిని త్వరితగతిన తర్వాతి దశలకు తీసుకెళ్లాలని సూచించారు..ఇంజనీరింగ్ అసిస్టెంట్ల చేత పనుల పురోగతిని ఫోటో క్యాప్చర్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులకు సంబంధించిన ఖర్చు వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేయాలన్నారు. సిమెంట్ సమస్య గురించి అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా సిమెంటు కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడి నిర్మాణాలకు అవసరమైన సిమెంటును సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. స్టీల్, సిమెంట్ అవసరాని కంటే ఎక్కువగా ఉంటే అవసరం ఉన్న పాఠశాలలకు బదిలీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.నాడు నేడు పనులు జరిగే పాఠశాలల్లో పిల్లలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా సరైన చర్యలు తీసుకునే విధంగా ఆయా ఎగ్జిక్యూటివ్ ఏజెన్సీల ఏఈ, ఎంఈఓ కలిసి సదరు పాఠశాల్లో సేఫ్టీ ఆడిట్ నిర్వహించి 2 వారాల్లోపు తనకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఎస్ఎస్ఏ పిఓ డా.కె.వేణుగోపాల్, జిల్లా విద్యా శాఖాధికారి రంగారెడ్డి, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ జిల్లా జనరల్ మేనేజర్ ప్రసాద్, ఐసిడిఎస్ ఇంచార్జి పిడి వెంకట లక్షుమ్మ, సంబంధిత శాఖల ఇంజనీర్లు, ఎంఈఓలు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడడమే సిఎం జగన్ లక్ష్యం



పత్తికొండ,అక్టోబరు 11,ప్రభాతవార్త : పేదప్రజల ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపిపి నారాయణదాసు అన్నారు. బుధవారం మండల పరిధిలోని జూటూరు గ్రామంలో జగనన్న గ్రామంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష మెడికల్ క్యాంపును ఎంపిపి నారాయణదాసు,జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు,బిసి జిల్లా నాయకులు సోమశేఖర్,మండల కన్వినర్ నాగరాజులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదప్రజల ఆరోగ్యం కోసమే జగనన్న మన గ్రామీణ ప్రాంతంలోని వైద్యం మన ముందుకు తీసుకొచ్చారన్నారు. అలాగే శిబిరానికి వచ్చిన వృద్దులతో మాట్లాడుతూ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు.జూటూరు గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైద్యరంగంలో విప్లవాత్మక మార్పు



ఆస్పరి,అక్టోబరు 11,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి పేదప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తుందని జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బాలమురళీకృష్ణ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నగరూరు గ్రామంలో సర్పంచ్ సావిత్రమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్ బాలమురళీకృష్ణ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో అర్బన్ ప్రాంతాల్లో 28,రూరల్ ప్రాంతంలో 428శిబిరాల క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి స్పెషలిస్టులు,వైద్యులు,మెడికల్ ఆఫీసర్లు పదుల సంఖ్యలో పాల్గొని రోగులకు చికిత్స చేస్తున్నారన్నారు. జిల్లాలో దాదాపు 5లక్షలమంది ప్రజలు ప్రతిరోజు ఆరోగ్య సురక్ష వైద్యశిబిర క్యాంపులకు ప్రజలు తరలివచ్చి సేవలు పొందుతున్నట్లు తెలిపారు. అనంతరం డాక్టర్లు మాధవిలత,బాలకృష్ణారెడ్డి,కల్పన,పవన్‌కృష్ణలు పాల్గొని వైద్యసేవలు అందించారన్నారు. రోగులకు రక్తపరీక్షలు తీసి షుగర్,బిపి,కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రతిఒక్కరు తమ ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు చికిత్స చేయించుకోవాలన్నారు. కావున ప్రతిఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ రఘురామిరెడ్డి,ఎంపిటిసి శంకరప్ప,మాజీ ఎంపిటిసి మురళీకృష్ణ,విఆర్ఓ గోవిందరాజులు,పంచాయతీ కార్యదర్శి చిన్నవెంకటేశ్వర్లు,సిహెచ్ఓ మారుతి ప్రసాద్,ఏఎన్ఎం సుజాత,సచివాలయ సిబ్బంది,వాలంటరీలు, అంగన్‌వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఆర్థిక అక్షరాస్యతపై ఏపిజిబి ఆధ్వర్యంలో అవగాహన



వెల్దుర్తి,అక్టోబర్11,ప్రభాతవార్త మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామంలో ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు(ఏపిజిబి) వెల్దుర్తి బ్రాంచ్ మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి అధ్యక్షతన కళాజాతబృందం బుధవారం ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి బ్యాంకు నాబార్డు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు బ్యాంకు డిపాజిట్లు చేసుకోవాలన్నారు.బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లించాలన్నారు.నగదు రహిత లావాదేవీలు జరపాలన్నారు.తమ బ్యాంకులో హౌసింగ్ లోన్, క్రాప్‌లోన్స్,ఎస్‌హెచ్‌జి లోన్లు,ట్రాక్టర్ల కొనుగోలుకు రుణాలు, బంగారుపైన రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి యోజన,ప్రధానమంత్రి సురక్ష భీమాయోజన,అటల్ పెన్షన్ యోజనపై అవగాహన కల్పించారు.ప్రతి మనిషి ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సూచించారు.పంట రుణాలను సంవత్సరం లోపు రెన్యూవల్ చేయించుకొని వడ్డీ రాయితీ పొందాలని ఆయన రైతులను కోరారు.ఏపిజిబి బ్యాంక్ ద్వారా అందించే డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మనం రూరల్ మీడియా కళాజాత బృందం సభ్యులు మురళి,శశికాంత్‌లు మాటలు,పాటల రూపంలో ప్రజలకు బ్యాంకు పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ కె.విజయభాస్కర్‌రెడ్డి,బ్యాంకు ఆఫీసర్స్ రుష్యేంద్ర,వరలక్ష్మీ,బ్యాంకు మిత్ర,రైతులు,మహిళ రైతులు,బ్యాంక్ సిబ్బంది హరి,మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు పరిష్కరించండి -ఎమ్మెల్యే కాటసాని



బనగానపల్లె, అక్టోబర్11,ప్రభాతవార్త: బనగానపల్లె పట్టణంలోని పొదుపు భవనంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపిపి మానసవీణ,ఎంపిడివో ఏ.శివరామయ్య అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి హాజరై విద్య,గృహ,గ్రామీణ,నీటి సరఫరా,విద్యుత్,వ్యవసాయం,స్త్రీశిశుసంక్షేమశాఖ,పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో ఎమ్మెల్యే మండలంలో జరుగుతున్న అభివృద్ధి పై సమీక్షించారు.గత మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేసిన ప్రజాప్రతినిధులు,సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలు ఏమేర పరిష్కరించారని అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.ప్రజాప్రతినిధులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్య క్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మిదేవి,కుర్ని సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి,షేక్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,మండల డిప్యూటీ తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డి,మండలస్థాయి అధికారులు,మండల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అశేష జనుల మధ్య కోలాహలంగా షేక్షావలి,షాషావలి గంధం మహోత్సవం



హొళగుంద,అక్టోబరు 11,ప్రభాతవార్త : మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసిన హజరత్ షేక్షావలి,షాషావలి దర్గాల గంధం మహోత్సవం అశేష జనుల మధ్య కోలాహలంగా పీఠాధిపతి నూర్‌బాబా ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పీఠాధిపతి నూర్ బాబా మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన హజరత్ షేక్షావలి,షాషావలి దర్గాల గంధం మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుండే కాకుండ కర్ణాటక,మహారాష్ట్ర,తెలంగాణ,తమిళనాడు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారన్నారు. మతసామరస్యానికి చిహ్నంగా ఎల్లార్తి షేక్షావలి,షాషావలి దర్గాల ఉరుసు ఉత్సవాలు ఈ నెల 11నుండి 13వ తేదీ వరకు ఘనంగా జరుగుతాయన్నారు. 12న ఉరుసు,13న జియారత్ కార్యక్రమాలతో ఉరుసు కార్యక్రమం ముగుస్తాయన్నారు. షేక్షావలి,షాషావలి తాతలు అరబ్ దేశానికి చెందిన మత ప్రచారకులు అన్నారు. వారు పూర్వం భారతదేశంలో సంచరిస్తూ ప్రజలకు తోచిన సహాయం చేసేవారన్నారు. ప్రజలకు ఎన్నో సహాయ,సహకారాలు అందించిన తాతలు ఎంతో మహిమ కలిగి ఉన్నవారని తెలిపారు. దేశంలో అనేక ప్రాంతాలు తిరిగి రాయచూర్‌లో కొద్దిరోజులు గడిపి చివరికి ఎల్లార్తి స్థిర నివాసం ఏర్పరచుకున్నారన్నారు. చివరికి వారు ఇక్కడే మరణించడంతో వారి సమాధిని దర్శించుకోవడానికి భక్తుల తాకిడి మొదలవడంతో ఎల్లార్తి పెద్ద పుణ్యక్షేత్రంగా వెలువడిందన్నారు. నిత్యం సమస్యలతో సతమతమవుతూ ఇబ్బందిపడేవారికి అన్ని కష్టాలు తీరుతాయని భక్తుల నమ్మకం అన్నారు. దర్గాను దర్శించుకున్న భక్తులు జెండా కట్ట,దూద్‌పీర తాతలను దర్శించుకుంటారన్నారు. ఈ దర్గా 400ఏళ్ల చరిత్ర కలిగి ఉందని పూర్వీకులు తెలిపారు. మూడురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఆలూరు సిఐ వెంకటేశ్వర్లు ఆద్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నట్లు తెలిపారు. విచ్చేసిన భక్తులకు సర్పంచ్ కురువ చాముండేశ్వరి ఆద్వర్యంలో తాగునీరు,ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు యువనేత ఎస్‌కె గిరి తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

## వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

-పార్టీ అదిష్టానం మేరకే దీక్షను విరమింపజేశాం



నంద్యాల విద్య, అక్టోబరు 11, ప్రభాతవార్త: నంద్యాల జిల్లాలో సోషల్ మీడియాలో వైసీపీ కార్యకర్తలు నాయకులు తప్పుడు అరోపణలు చేస్తున్నారు. నంద్యాల డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డికి తెలుగుదేశం ఫ్లోర్ లీడర్లు మాబువలి, టిడిపి నాయకులు ఉప్పరి సురేష్‌కుమార్‌లు బుధవారం ఫిర్యాదు చేశారు. నంద్యాల్లో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా గత నెలరోజులుగా తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా రిలేనిరాహారదీక్షలు మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మనందరెడ్డి అధ్వర్యంలో నిర్వహించేవారు. మంగళవారం నుంచి దీక్ష శిబిరాన్ని ఎత్తివేశారు. దీంతో వైసీపీ కార్యకర్తలు సోషల్ మీడియాలో గత నెలరోజులుగా వేసిన టెంట్‌కు అమౌంట్ ఇవ్వకపోవడంతో పికివేశారని ఈసంఘటనపై టిడిపి అదిష్టానం చిన్ననాయకుడికి తలంటినట్టు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేశాయి. దీంతో టిడిపి నాయకులకు చిరెత్తుకోచ్చింది. ఈసందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని టెంట్ ఖరీదు ఎంత అవుతుంది మేం భయపడతామా అంటూ వారు వివరణ ఇచ్చారు. దీని వెనుక ఏవరున్నారో వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. టిడిపి రాష్ట్ర పార్టీ అదేశాల మేరకు దీక్షలు విరామం ఇవ్వాలని తెలియజేయడంతో విరామం ఇవ్వడం జరిగిందన్నారు. విరామం అనంతరం ప్రతి ఇంటింటికి తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అదిష్టానం అదేశించిందన్నారు. టెంట్‌హౌస్ డబ్బులు ఇవ్వలేదని వైసీపీ నాయకుల చేసిన సోషల్‌మీడియాపోస్టు అవాస్తవం అన్నారు. భూమా అదేశిస్తే 42 వార్డుల్లో ఇటువంటి నిరాహారదీక్ష శిబిరాలు ఏర్పాటు చేయడానికి ఖర్చుకోసం వెనుకాడమని పేర్కొన్నారు. ఈసందర్భంగా డిఎస్పీకి వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



ఆదోనిటౌన్, అక్టోబర్11, ప్రభాతవార్త ; ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బోయ శాంత అన్నారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని 10వ వార్డులో రెండోరోజూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 350 గృహాలను సందర్శిచి ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా, ఎవరైనా పథకాలు రాని వారు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని జయమనోజ్‌రెడ్డి చెప్పారు. ఏదేని సమస్య ఉన్నా నిర్భయంగా చెప్పాలని, ఆ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామన్నారు. తాగునీరు, వీధిలైట్లు, మురుగు కాలువలు, రోడ్లు, కల్వర్టులు తదితర వసతులు ఉన్నాయా అని అడుగుతూ ముందుకు సాగారు. ప్రజలు కూడా ఆయా వసతులు ఉన్నాయని సమాధానంగా చెబుతూ కొంతమంది పింఛన్లు రాలేదని వారి దృష్టికి తీసుకొచ్చారు. విచారణ చేసి వెంటనే లబ్ధి పొందేలా చేస్తామన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వం అని, ఈ విషయాన్ని ఎవరూ మరువరాదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ ద్వారా ప్రతి ఇంటి వద్దకే అధికారులు వచ్చి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. విద్య, వైద్య రంగాల్లో పెను మార్పులు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని, తద్వారా పేదలకు ఉచితంగా ఉన్నతవర్గాలతో సమానంగా నాణ్యమైన వైద్యం అందుతోందన్నారు. 2024లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంను చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ రేణుక, జిల్లా మహిళా విభాగం కార్యదర్శి శ్రీలక్ష్మి, నాయకులు సన్నీ, తాయన్న, చిరంజీవి, రామాంజనేయులు, రైల్వే ఈరన్న, గోపాల్, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, తాయన్న తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యాం అధికారుల నిర్ణయం రైతులకు శాపం




**ఆదోని,అక్టోబరు 11,ప్రభాతవార్త :** తుంగభద్ర డ్యాం అధికారుల నిర్ణయం రైతులకు శాపంగా మారిందని రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ఏవివిఎఫ్) జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కృష్ణ,ఖాజాలు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆర్ఏవిఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ఎల్‌సి కాలువను నమ్ముకుని మూడు లక్షల ఎకరాల్లో పత్తి,మిరప,వరి మొదలగు పంటలను రైతులు వేయడం జరిగిందని టిబిపి డ్యాం అధికారులు నవంబరు 10వ తేదీ వరకు మాత్రమే ఎల్ఎల్‌సికి నీరు అందిస్తామని చెప్పడం రైతులకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చే సమయానికి నీరు అందించకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, నాయకులు, అధికారులు స్పందించి మార్చి చివరి వరకు ఎల్ఎల్‌సికి నీరు అందించాలని వారు డిమాండ్ చేశారు. నాయకులు వెంకటరాముడు,రవీంద్ర,వీరేష్ పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదం కావాలి తల్లీ
### : ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి



**నందవరం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాల ద్వారా ఒక్కో కుటుంబానికి రూ.లక్షకు పైగా లబ్ధిపొందిందని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే తనయుడు ఎర్రకోట జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో నాలుగవరోజు మండల అధ్యక్షులు శివారెడ్డి గౌడ్ అధ్యక్షతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతటి సంక్షేమ పథకాలు, ఇంతటి మేలు చేసిన ముఖ్యమంత్రిని గతంలో ఎక్కడైనా చూశారా అలాంటి ముఖ్యమంత్రికి ఆశీర్వాదం కావాలి తల్లీ....అంటూ ప్రతి గడపకు అడిగారు. సమస్యలు తెలుసుకునేందుకు మీ ఇంటికి వచ్చానని ప్రతి ఇంటికి వెళ్లి మిమ్ములను కలిసి రావాలంటూ జగనన్న చెప్పారంటూ ప్రతి ఇంటా తెలిపారు. ఈకార్యక్రమంలో ముగతి గ్రామ సర్పంచ్ విరుపాక్షిరెడ్డి, ఎంపిడిఓ దశరథరామయ్య, పిఆర్ఎఈ జయన్న, ఏపీఎం ఈరన్న, జడ్పీటిసి నిఖిల్ చక్రవర్తి, విఆర్వో తిప్పన్న, గ్రామ వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, దత్తప్పగౌడ్, మీసాల గౌడ్, సంపత్‌గౌడ్, బసవరాజ్ గౌడ్, నాగరాజు, ఆదాము, శాంతిరాజు, రామాంజనేయులు, చాంద్, సుగురప్ప, డీలర్ బంగారి, బద్దు మల్లేష్, గొల్ల గోపాల్, జైపాల్, బుద్ద పొంప్పయ్య, లింగమూర్తి, నాగరాజు,భాస్కర్, బుజ్జిబాబు, సుందర్‌రాజు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఎఎన్ఎంలు, పోలీసులు, ఏఎస్ఐ చంద్రశేఖర్, హనుమంతు, మల్లేష్, పలుశాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొనా న్నరు.

## రూ.20 లక్షల వ్యయంతో డ్రైనేజి కాల్వలు



**నంద్యాల క్రైం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని 7వ వార్డు ఫరూక్ నగర్‌లో కౌన్సిలర్ కలాం బాష అధ్వర్యంలో గడప గడపకు మనప్రభుత వ్వంలో వచ్చి న సమస్యలు డ్రైనేజి కాల్వలపై అక్కడి ప్రజలు వివరిం చడం జరిగింది. గడప గడప మన ప్రభుత్వంలో డ్రైనేజీ కాల్వల సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. రూ.20 లక్షల వ్యయంతో డ్రైనేజీ కాల్వలు పూర్తి చేశారు. నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్లు పాంషావలి, అప్కోడైరెక్టరు సుబ్బరాయుడు, కౌన్సిలర్లు కలాం బాష, సమ్మద్, వైసీపీ నాయకులు గన్ని కరీమ్, అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్యాక్షన్ జోన్ సిఐగా చంద్రబాబునాయుడు



**నంద్యాల క్రైం, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఫ్యాక్షన్ జోన్ ఇన్‌స్పెక్టర్‌గా బుధవారం ఎం చంద్రబాబు నాయుడు పదవీబాధ్యతలు చేపట్టారు. ముందుగా జిల్లా ఎస్పీ రఘువీరారెడ్డిని మర్యాదపూర్వకంగా సిఐ కలిశారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ సబ్‌డివిజన్ పరిధిలోని శిరివెళ్ళ వలయధికారిగా పనిచేశారు. అక్కడ ప్రజలతో ఉత్తమంగా ఉద్యోగం చేసి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. అనంతపురం జిల్లాలోని ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా వుంచి ఎప్పటికప్పుడు జిల్లా అధికారికి సమాచారం అందిస్తు జిల్లా అధికారుల దగ్గర మంచి పేరు సంపాదించుకున్నారని తెలిపారు. నంద్యాల జిల్లాలో కూడ కర్తవ్య విధి నిర్వహణలో శక్తివంచన లేకుండా ఫ్యాక్షన్ జోన్ నిర్మూలనకు కృషిచేయాలని జిల్లా ఎస్పీ అదేశించారు.

# కృష్ణా జలాలపై కేంద్రం చీకటి జీఓ మోస పూరితం

**నంద్యాల,అక్టోబరు 11, ప్రతినిధి ప్రభాతవార్త :** కృష్ణా నదీజలాలవినియోగముపై బ్రిజేస్ కుమారు ట్రిబ్యునలకు అదికారము ఇస్తు ఇచ్చన చీకటి జిఒ మోసపూరితమని అది రాయలసీమకు ఊరితాడులాంటదని రాయలసీయ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి అన్నారు. బుదవారము అయన నంద్యాలో ప్రభాతవార్త ప్రతినిదితో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాయలసీయకు అన్యాయం చేస్తున్నదని చెప్పారు. కృష్ణ నదీ జలాల వినియోగముపై బ్రిజేస్ కుమారు ట్రిబ్యునల్‌కు అదికారము ఇవ్వడము మోష పూరితమని అరోపించారు. దీని వల్ల సీమ రైతుల మెడకు ఉరితాడు బిగించినట్లే అన్నారు. ఈ జిఓ కీలకమైన టర్మ్స్ అఫ్ రెఫరెన్స్ అన్నారు. ఉమ్మడి అంధ్రప్రదేశ్ కు బచావత్ కేటియించిన 811టిఎంసిలు మరియు దీనికి అదనముగా కేటాయింపులుపై బ్రిజేస్ కుమారు ట్రిబ్యునల్ చేసినకేటాయింపులపై పునఃసమీక్ష చేసి రెండు తెలుగు రాష్ట్రాలకు పంచడానికి వీలు కల్పిస్తు టర్మ్స్ అఫ్ రెఫరెన్స్ అన్నారు. గోదావారి జలాలను పోలవరము ద్వారా కృష్ణ నదికి మళ్లించుకొని అంధ్రప్రదేశ్ రాష్ట్రం వినియోగించడము ద్వారా అదాఅయ్యే కృష్ణా జలాలను రెండు తెలుగు రాష్ట్రాలకు పంచడానికి వీలు కల్పిస్తు టర్మ్స్ అన్నారు.మొదట టర్మ్స్ అఫ్‌కు సంబంధించి బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారిగా నీటి పంపకము చేసింది.అంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారము ప్రాజెక్టుల వారిగా చేసిన నీటినే ప్రామాణికంగా తీసుకుని ఏ రాష్ట్రంలో నీటిని అరాష్ట్రం హక్కుగా టర్మ్స్ అప్‌రెఫరెన్స్‌ను బ్రిజేష్ ట్రిబ్యునల్‌కు ఇచ్చారు.ఇప్పుడు ఈ టర్మ్స్ అప్ రెఫరెన్స్‌ను మార్పు చేస్తూ పైన 1లో పేర్కొన్న కొత్త టర్మ్స్ అప రెఫరెన్స్‌ను కేంద్ర బ్రిజేస్‌కుమారు ట్రిబ్యునలకు ఇచ్చింది.అంతర్ రాష్ట్ర జల వివాదాల చట్టం 1956 ప్రకరాము నీటి పంపకము తిరిగ తోడాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించు కుంటే రెండు తెలుగు రాష్ట్రాల మద్య కాకుండా కర్నాటక, మహారాష్ట్ర,అంధ్రప్రదేశ్ ,తెలంగాణా, రాష్ట్రాల మద్య నీటి పంపిణీనికి సంబందించిన కార్యక్రమాన్ని చేపట్టాలి.కాని ఈ నియమాన్ని కూడా లెక్క చేయక జిఓ విడుదల చేశారన్నారు.

**రెండవ టర్మ్స్ అప్ రెఫరెన్స్‌కు సంబందించి**

పోలవరము ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా డెల్టాకు మళ్లించడము ద్వారా అదా అయ్యే కృష్ణా జలాలు,పోలవరము ప్రాజెక్టు నిర్మాణము ద్వారా అదా అయ్యే కృష్ణా జలాలు 80టియంసిలు,గతంలో చేసుకున్న ఒప్పందము మేరకు ఇందులో 35టియంసిలె కర్నాటక,మహారాష్ట్రలకు పోతే మిగిలే కృష్ణా జలాలు 45టియంసిలే అన్నారు.పోలవరము ప్రాజెక్టుకు తెలంగాణా రాష్ట్రంఅనుమతించిందిఅనే షరతులకు లోబడి తెలంగాణా రాష్ట్రఏర్పాటు అంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం ప్రకారము జరిగిందన్నారు. ఈచట్టం ద్వారా పోలవరము ద్వారా అదా అయ్యే జలాలు అంధ్రప్రదేశ్‌లో నిర్మాణములో ఉన్న తెలుగు గంగ గాలేరు,నగరి హంద్రీనీవా,వెలిగొండ ప్రాజెక్టుల హక్కు అన్నారు.కాని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నూతన జివో అమలు చేసిన తెలంగాణాకు 22.5టియంసిలు మాత్రమే.గతంలో కృష్ణా,డెల్టాల అదునీకరణ చేస్తే29టియంసిలు మిగులుతాయని శ్రీశైలం రిజర్వాయరు ఎగువన తెలంగాణాలో ఉన్న భీమా ప్రాజెక్టుకు 20టియంసిలు పులిచింతల రిజర్వాయరు నీటి అవిరికి 9టియంసిలు కేటాయింపులు చేశారన్నారు. భీమా ప్రాజెక్టుకు కేటాయింపులు పోను మిగిలేది2.5టియంసిలు.పులిచింతల నీటి అవిరికి కేటాయింపు 9టియంసిలు పోను మిగిలేది(మైనెస్)-6.5టియంసిలు. అంటే మిగులులే పోగా ఉన్న నీరు కూడా పోతుందన్నారు.పోలవరము ప్రాజెక్టుద్వారా అదా అయ్యే 80టియంసి కృష్ణా జలాలు శ్రీశైలం రిజర్వాయరులోనికి రాక ముందే వినియోగించుకోవడము వలన శ్రీశైలం రిజర్వాయరు నీటి మట్టం పెరగక పోవడముతో పోతిరెడ్డిపాడు హెడ రెగ్యులేటరుకు నీరు లబించే రోజులు గణనీయంంగా పడిపోతాయని చెప్పారు. ఇలా కేంద్రము మోసపూ రితముగా చీకటి జీవోను విడుదల చేసి రాయలసీమ రైతులకు ఊరితాడు బిగించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.

## రూ.1.85కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంపి



**బనగానపల్లె, అక్టోబర్11,ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని టంగుటూరు గ్రామంలో రూ.1.85కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక,ఆరోగ్య కేంద్రాన్ని బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి,జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి,జిల్లా వైద్యాధికారి వెంకటరమణలు బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య,వై ద్య రంగాలకు పెద్దపీట వేస్తున్నారని చెప్పారు.గ్రామీణ ప్రాంతమైన టంగుటూరు గ్రామంలో రూ.1.85కోట్లతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిం చడం చాలా ఆనందంగా ఉందన్నారు.కా ర్పొరేట్ స్థాయిలో అందించే వైద్యాన్ని గ్రామీణ ప్రాంతాలకు సైతం విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లను ఏర్పాటుచేసి మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని పేదల ముంగిట వద్దకే అందించడం జరుగుతుందని చెప్పారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా మారుమూల ప్రాంతాలకు సైతం డాక్టర్లు వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయడం జరుగుతుందని చెప్పారు.దేశంలో ఇలాంటి ముఖ్యమంత్రిని ఎక్కడ మరెవ్వరూ చూడలేదని ఎమ్మెల్యే తెలిపారు.2024 ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకోవాలని అప్పుడే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి,అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గుండం శేషిరెడ్డి,బనగానపల్లె ఎంపిడివో శివరామయ్య, టంగుటూరు ప్రాథమిక వైద్యశాల డాక్టర్ శివశంకరుడు,డాక్టర్ సోహేల్ బాబు,బనగానపల్లె మండల అధ్యక్షురాలు మానసవీణ,మండల ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మిదేవి,కుర్ని సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి,యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,టంగుటూరు గ్రామ వైసీపీ నాయకులు లింగాలి పెద్ద శివారెడ్డి,గాలి హనుమంతరెడ్డి,వైసీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,వంగల సురేష్ కుమార్‌రెడ్డి,కానాల నాగేశ్వరరెడ్డి,ఎంపిటిసి మహానందిరెడ్డి,సర్పంచ్ సూర్యనాగమద్దిలేటి,దండె సుబ్బలక్ష్మిరెడ్డి,గొల్ల బాలసుబ్బన్న,తాజ్‌బేగ్,కన్వీనర్లు దేశం సురేష్‌రెడ్డి,బీమిరెడ్డి జనార్ధన్‌రెడ్డి,బి.ఉసేన్,తిమ్మాపురం అల్లె సురేష్‌రెడ్డి,మంగవరపు శివరామిరెడ్డి,కైప మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి,నందివర్గం శేఖర్‌రెడ్డి,రామతీర్థం సర్పంచ్ సురేష్,వెంకటాపురం తూర్పింటి శ్రీనివాసరెడ్డి,బండికారి వెంకటయ్య,బండి బ్రహ్మానందరెడ్డి,బెడదల శివశంకర్‌రెడ్డి, చిన్నస్వామి,వై.మనోహర్‌రెడ్డి,విఠలాపురం వీరారెడ్డి,అప్పలాపురం అశోక్‌కుమార్‌రెడ్డి,పసుపల సన్నల జనార్ధన్‌రెడ్డి, పసుపల సర్పంచ్ మోహన్‌బాబు,మిట్టపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి,కాపులపల్లె వెంకటేశ్వర్లు,నామాల మహేష్,తమ్మడపల్లె వెంకట్రామిరెడ్డి,కోడూరు రామచంద్రారెడ్డి,కొట్టె రవి,కుమ్మరి సురేష్,అల్లీ ఉసేన్,సుబ్బరాయుడు గౌడ్,కిషోర్,నీలి శ్రీనివాసులు,పత్తి రాముడు,అధిక సంఖ్యలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## జగన్ పాలనంతా అవినీతిమయం : మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల, అక్టోబరు 11, ప్రభాతవార్త:** వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈనాలుగున్నర సంవత్సరాల కాలంలో అంతా అవినీతి వంయంగా మారిపోయిందని రాష్ట్రంలో అవినీతి రాజ్యం ఎలుతుందని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాత్రి 7.30 గంటలకు మండల కేంద్రమైన గోస్పాడులో మండల,గ్రామ నాయకులతో కార్యకర్తలతో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబును అక్రమంగా అరెస్టుచేసి నెలరోజుల క్రితం అరెస్టు చేసిన ఇంకా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశ్యంతో కక్షపూరితంగా ఆయనను బయటకు రాకుండా వ్యవస్థలను మేనేజ్ చేసు_న్నారని అరోపించారు. గ్రామాల్లో ప్రజలు, ప్రతి కార్యకర్త చంద్రబాబుకు సపోర్టుగా మేమంతా ఉన్నామని రోడ్లపైకి వచ్చి బాబుకు సపోర్టు చేస్తున్నారన్నారు. సైకో సిఎం పాలనలో రాష్ట్రం అంధకారంలో ఉందని పేర్కొన్నారు. అరెస్టులకు ఏవరు భయపడరని పోలీసులను అడ్డుపెట్టుకొని పరిపాలన సాగించడం తగదన్నారు. జగన్‌రెడ్డి అవినీతి పరుడని ఆ మచ్చను చంద్రబాబునాయుడపై వేయాలని ఈఅక్రమ అరెస్టుకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ప్రతిఒక్క టిడిపి కార్యకర్త సైనికుడై రాబోయే ఎన్నికల్లో టిడిపిపార్టీని గెలిపించుకునేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనరు ఏరాసు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ బాలన్న, గోస్పాడు మండల నాయకులు కాటంరెడ్డి తులశీశ్వర్‌రెడ్డి, ఉప్పలపాటి బాలీశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు, శివప్రసాద్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌శాఖ ఏడిగా బాధ్యతలు స్వీకరించిన రమేష్‌బాబు



**ఆత్మకూరు అక్టోబర్11,ప్రభాతవార్త:** విద్యుత్‌శాఖలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీల ప్రక్రియ, పదోన్నతులలో ఆత్మకూరు విద్యుత్‌శాఖ ఏడిగా రమేష్‌బాబు బుదవారం బాధ్యతలు చేపట్టారు. చిత్తూరు జిల్లాకు బదిలీ అయిన రమేష్‌బాబు తిరిగి ఏడిగా బాధ్యతలు తీసుకోవడంతో సిబ్బంది ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏడి మాట్లాడుతూ విద్యుత్‌శాఖ సబ్‌డివిజన్ పరిధిలో రైతులకు సకాలంలో విద్యుత్ కొరతలేకుండా చొరవ తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా విద్యుత్‌శాఖకు ప్రతినెల బిల్లులు క్రమం తప్పకుండా చెల్లించాలని తెలిపారు. పదోన్నతిపై తిరిగి మళ్లీ ఆత్మకూరులో బాధ్యతలు చేపట్టడం హర్షించదగ విషయమని వివరించారు. జిల్లా విద్యుత్‌శాఖ అధికారులకు, ప్రజాప్రతినిధిలకు అభినందనలు తెలిపారు.

## ఆదోని నియోజకవర్గం భూకబ్జాల అడ్డా



**ఆదోని రూరల్,అక్టోబరు 11,ప్రభాతవార్త :** ఆదోని నియోజకవర్గం భూకబ్జాల అడ్డాగా మారిందని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. బుధవారం ఆమె నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆదోనిలో రోజురోజుకు కబ్జాకు గురైన భాదితులు పెరుగుతున్నారన్నారు. మొన్నటికీ మొన్న ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తిరుగుతున్నప్పుడు గడప గడప కార్యక్రమంలో డైరెక్ట్‌గా ఆయనను నిలదీస్తున్నారన్నారు. అలాగే వాళ్ల అబ్బాయిపైన కూడా భాదితులు తిరగబడ్డారన్నారు. ఇప్పుడేమో భాదితుడే డైరెక్టుగా పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశాడన్నారు. 2024లో మా ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి కబ్జాల పర్వంపై ఒక న్యాయ విచారణ సంఘాన్ని సిట్ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఏర్పాటు చేసి పూర్తిస్థాయిలో న్యాయ విచారణ చేపడుతామన్నారు. అందులో భాగంగా ఆదోనిలో కబ్జా పర్వాన్ని అనుసంధానం చేసి ఎవరో భూకబ్జాలకు పాల్పడ్డారు విపులంగా భూమి ఎవరి సొంతమైందో మొదలగు విషయాలపై కూలంకుషంగా షిఫ్ట్ చేత విచారణ చేసి తప్పకుండ భూకబ్జాదారుల భాగోతాన్ని బయటపెట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయంలో ఎన్ని అవాంతరాలు ఎదురైనా భూములు పోగొట్టుకున్న అమాయకుల వారి భూమి సొంతం అయ్యేవరకు పోలీసు చట్టం న్యాయ మాద్యమాల్లో మాసిట్ కృషి చేస్తుందని మొత్తం ఈ కబ్జాకు గురైన భూములు ఇప్పుడు ఎవరి చేతుల్లో ఉన్నాయి ఎవరి ప్రోద్భలంతో ఈ భూమి కబ్జా చేశారు..ఎవరి ఆధీనంలో ఆ భూములు ఉన్నాయనే పూర్తి విషయాలను కచ్చితంగా వెలికి తీసి న్యాయం చేస్తామన్నారు. ప్రజలు ఆదోనిలో జరుగుతున్న భూకబ్జాలకు కేంద్రస్థానం స్థానిక ఎమ్మెల్యే అని కర్త,కర్మ,క్రియ ఎమ్మెల్యే మరియు ఆయన కుటుంబ సభ్యులు మరియు వాళ్ల అనుచరులే కారణమని ప్రజలు ధైర్యంగా వీధుల్లోకి వచ్చి బహిరంగంగా ఎమ్మెల్యేని నిలదీస్తున్నారనా న్నరు. అయినా నవ్విపోదురు కాక అనుకుంటూ ఎమ్మెల్యే భూకబ్జా సమస్యను పరిష్కరించే ఉద్దేశ్యం ఏమాత్రం కూడా చూపడం లేదన్నారు. ప్రజల సమస్యలు తనకు పట్టనట్టు చేతులు దులుపుకునిపోతున్నారన్నారు. తాము ఎన్నుకున్న ఎమ్మెల్యే తమ సమస్యలను పట్టించుకోనప్పుడు ఎందుకు ఇలాంటి ఎమ్మెల్యేని ఎన్నుకున్నామని ప్రజలు తప్పకుండ మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి భాదితులకి న్యాయం జరిగేలా కృషి చేస్తామని ప్రతి భాదితునికి వాళ్ల భూమి వాళ్లకు వచ్చే వరకు పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,వడ్డేమాన్ గోపాల్,మాజీ ఎంపిపి మురళీ,పట్టణ మైనార్టీ నాయకులు సాదిక్‌వలి,బాబురావు,వీరేష్,భరత్,నాయకులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన సెబ్ ఎస్ఐ



**ఆదోనిలీగల్, అక్టోబర్11, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని లక్ష్మి అనే గర్భిణీ మహిళకు రక్తం అవసరం ఉన్నందు వల్ల రక్తనిధి కేంద్రంలో రక్తం అందుబాటులో లేకపోవడంతో వెంటనే రమేష్ సహకారంతో సెబ్ ఎస్ఐ శివప్రసాద్‌ను సంప్రదించాడు. వెంటనే సెబ్ ఎస్ఐ స్పందించి ఏడీపీ బ్లడ్ బ్యాంకుకు వెళ్లి రక్తదానం చేశారు. వారిని కుటుంబ సభ్యులు అభినందించారు. సెబ్ ఎస్ఐ మాట్లాడుతూ ఆపద సమయాల్లో ఉన్న వారికి రక్తం అవసరం అవుతుందని, ప్రతిఒక్కరూ మానవతా దృక్పథంతో రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. రమేష్ తదితరులు ఉన్నారు.

## ఆర్డీఓ కార్యాలయాన్ని అకస్మిక తనిఖీచేసిన జేసి



**నంద్యాల, అక్టోబరు 11, ప్రభాతవార్త:** నంద్యాల రెవిన్యూ డివిజన్ కార్యాలయాన్ని జాయింట్ కలెక్టరు టి రాహుల్‌కుమార్‌రెడ్డి బుధవారం అకస్మికంగా తనిఖీ చేశారు. రిజిష్టర్‌లను, రికార్డులను పరిశీలించారు. ఈసందర భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, కార్యాలయంలో ఏమాత్రం అవినీతికి అస్కారం లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాసులు, సర్వేర్ రవీంధ్రపాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వార్తా ఎఫెక్ట్
## వార్తా కథనానికి స్పందించిన పోలీసు అధికారులు - రైతులకు నోటీసులు అందజేత



**గడివేముల, అక్టోబర్11, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన గడివేముల నుంచి నంద్యాల వెళ్లే రహదారిలో రైతన్నలు రోడ్డుపై ధాన్యం ఆరబోయడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వార్త దినపత్రికలో బుధవారం కథనం ప్రచురితమయ్యింది. ఇందుకు స్పందించిన పోలీసు అధికారులు నడి రోడ్డుపై ధాన్యం ఆరబోసిన ప్రతిఒక్క రైతులతో మాట్లాడారు. ధాన్యాన్ని కల్లాల్లో, మీకు సంబంధించిన స్థలాల్లో మాత్రమే ఆరబోసుకోవాలని, నడి రోడ్డుపై ధాన్యం ఆరబోసుకోవడం వల్ల వాహనదారులు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉందన్నారు. రైతులకు నోటీసులు అందజేసినట్లు ఎస్ఐ బి.టి.వెంకటసుబ్బయ్య తెలిపారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అంధించడమే ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే



**కొత్తపల్లి, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం అంధించడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నందికుంట గ్రామంలో సర్పంచ్ నిత్య లక్ష్మిదేవి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సి.యం. చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పును సి,యం.తెచ్చారని, ఆనారోగ్యం వున్న ప్రతి రోగికి, గర్భవతులకు, బాలింతలకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయడమే కాకుండా చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతున్నదని కావలసిన వారు దీనిని సద్వినియోగం చేసుకోవాలని, వైద్య బృందం మొత్తం మీ చెంతకే వచ్చిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ. మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, జడ్పీటిసి సభ్యులు సోముల సుధాకర్‌రెడ్డి, సొష్టైటి చైర్మన్ గౌరు జనార్ధన్‌రెడ్డి, వైకాపా నాయకులు మమామ్మద్‌రఫీ, నారాయణరెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, సాయిరాం, జక్కరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీకలబెట్టలో జగనన్న ఆరోగ్య సురక్ష



**పెద్దకడబూరు, అక్టోబర్ 11,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పీకలబెట్ట గ్రామంలో జగన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పెద్దతుంబళం పిహెచ్‌సి వైద్య సిబ్బంది బుధవారం ప్రత్యేక మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.గ్రామ ప్రజలకు ఉదయం నుండి సాయంత్రం వరకు బిపి,షుగర్,కంటి పరీక్షలు తదితర వైద్యపరీక్షలు చేశారు.అవసరం ఉన్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ మెడికల్ క్యాంపును స్థానిక వైసిపి నాయకులు మూకారెడ్డి,మహదేవ్,చిన్నమహదేవ్‌లు పరిశలించి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు పిహెచ్‌సి కేంద్రాలకు వెళ్ళి వైద్యపరీక్షలు చేయించేకునేవారన్నారు.పేద ప్రజలు కష్టాలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వైద్యులను గ్రామాలకు పంపి వైద్య పరీక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని కోరారు. సర్పంచ్ మూలింటి లక్ష్మి,ఉప సర్పంచ్ నాగరాజు,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని దుకాణాల దగ్ధం - రూ.2లక్షల ఆస్థినష్టం



**చాగలమర్రి, అక్టోబర్11,ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని రిక్వెస్ట్ స్టాప్ వద్ద పేదవారు ఏర్పాటుచేసుకున్న రెండు శీతలపానీయాల దుకాణాలు బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తూ నిప్పంటుకుని దగ్ధమయ్యాయి.చాగలమర్రి పట్టణానికి చెందిన బాషా,రమణయ్యలు ఏర్పాటు చేసుకున్న శీతలపానీయాల దుకాణాలల్లో కూలింగ్ మిషన్లు,ఫ్రిజ్‌ల,శీతల పానీయాలు కాలి బూడిదయ్యాయి.ఈ ప్రమాదంలో నష్టం వాటిల్లింది.స్థానికులు మంటలను ఆర్పివేయడంతో భారీ ప్రమాదం తప్పింది.ఈ ప్రమాదంలో రూ.2లక్షల మేర నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు.విషయం తెలుసుకున్న వైసీపీ జిల్లా జేసీఎస్ అధ్యక్షులు షేక్ బాబులాల్ సంఘట స్థలానికి చేరుకుని బాధితులను అడిగి వివరాలు తెలుసుకుని ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తామన్నారు.

## ప్రాచీన కట్టడాలను కాపాడుకుందాం
### - ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**ఆదోని రూరల్,అక్టోబరు 11,ప్రభాతవార్త :** ప్రాచీన కట్టడాలను కాపాడుకుందామని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ చాంబర్ నందు రెవెన్యూ,సర్వే,మున్సిపల్, ఆర్కియాలజీ,షాహి జామియా మసీదు పెద్దలతో మసీదు పరిసరాలలో జరుగుతున్న కట్టడాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 500సం॥ల క్రితం నిర్మించిన ప్రాచీన కట్టడాలైన మసీదును అందరం కలిసి కాపాడుకోవాల్సిన భాద్యత మనపై ఉందని,మసీదు పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న కట్టడాలపై రెవెన్యూ,సర్వే,మున్సిపల్ అధికారులతో కలిసి ప్రాథమిక విచారణ చేపట్టి నివేదికలు ఉన్నతాధికారులకు పంపించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి,మండల సర్వేయర్ రమణ,మున్సిపల్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాసులు,షాహి జామియా మస్జిద్ పెద్దలు సాదీరవూఫ్,ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## 13న గోనెగండ్లలో స్పందన కార్యక్రమం - కలెక్టర్ డా.సృజన



**కర్నూలు, అక్టోబర్ 11, ప్రభాతవార్త :** ఈనెల 13వ తేదీన గోనెగండ్ల మండల కేంద్రంలో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.సృజన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గోనెగండ్ల ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తామని, ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.